తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 09-5-2024 | పేజీల్-12

## తెలంగాణలో అత్యధిక స్థానాల్లో బిజెపి విజయం

### ప్రవాసీ సమ్మేళనంలో రాజస్థాన్ సిఎం భజన్‌లాల్‌శర్మ

హైదరాబాద్,మే9: సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోన్రూ బీజేపీ ప్రభంజనం కొనసాగుతుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ అన్నారు. గతంకన్నా మించి సీట్లను బిజెపి సాధించబోతోందని అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ గగన్‌పహడ్‌లోని సెలబ్రిటీ కన్వెన్షన్‌లో చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసీ సమ్మేళనం' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ

మిగతా 2లో..



# 17 ఎంపీలను గెలిపించాలి

## పార్లమెంట్‌లో కేసీఆర్ సైనికులు ఉండాలి

## అప్పుడే తెలంగాణ గళం వినిపిస్తుంది

## మల్కాజిగిరి ప్రచారంలో కేటీఆర్

## మోడీజీ మీ ఈడీ, సిబిఐలు ఏం చేస్తున్నాయి?

## విమర్శలపై కేటీఆర్ ట్వీట్

### కరెంట్ కోతలపై.. కాంగ్రెస్ కోతలు

హైదరాబాద్,మే9: ఇన్వర్టర్లు సిద్ధం చేసుకోవాలంటూ కేటీఆర్ ట్వీట్‌కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉంది.. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదు. ఎందుకంటే వారు ఢిల్లీ గులామ్‌లు. ఇదే గులాబీ కండువా ఎగిరితే.. పార్లమెంట్‌లో మన గొంతు వినబడుతుంది. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్‌లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు. 17 ఎంపీలను గెలిపించాలన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు కలిసి కేసీఆర్ పార్టీ తెలంగాణలో 17 సీట్లు గెలిచినా..

మిగతా 3లో..

## పదేళ్లపాటు దోచుకున్న బీఆర్ఎస్

### ఆరుగ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్

### ప్రచారంలో బిజెపి నేత కిషన్‌రెడ్డి విమర్శలు



హైదరాబాద్,మే9: రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుంటే.. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసినా వృథానేనని అన్నారు. ఎందుకంటే కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ ప్రభుత్వమే అని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని సమర్థంగా ముందుకు తసీఉకుని వెళ్లగల సమర్థ నాయకుడు మోడీ అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించాలని, మోదీని మరోసారి ప్రధానిగా గెలిపించాలని ఆయన కోరారు. గురువారం నాంపల్లి నియోజకవర్గంలో ఆయన ప్రచారం నిర్వహించారు. జైన్‌మందిర్ తాళ్లగడ్డ వద్ద ప్రారంభమైన ప్రచార యాత్ర శారదనగర్, నవోదయకాలనీ, హుడాకాలనీ, శ్రీరామ్‌నగర్, రేతిబౌలి, మిలాన్ టాకీస్, కుమ్మరవాడి మీదుగా ఇందిరానగర్, బోయగూడ కమాన్, బజార్‌ఘాట్, గోకుల్ నగర్, గోల్కొండ హోటల్, పెన్షన్ ఆఫీస్, శ్రీరామ్‌టెంపుల్, హైమద్‌నగర్ వరకు సాగింది. యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## మెదక్‌లో వెంకట్రామిరెడ్డిదే విజయం

### రెండు,మూడో స్థానాలకు కాంగ్రెస్, బిజెపి పోటీ

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ధీమా

సిద్దిపేట,మే9: తెలంగాణలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కేవలం ఐదు నెలల కాలంలోనే రేవంత్ ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత తెచ్చుకుందని అన్నారు. బీజేపీ తెలంగాణకు మొండిచేయి చూపించిందని ఆరోపణలు చేశారు. ఆ పార్టీ కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా పని చేస్తుందని

మిగతా 2లో..



## బిజెపి గెలిస్తే ఇవే చివరి ఎన్నికలు

### ఇక దేశంలో ఎన్నికలు లేకుండా నిరంకుశం

### కోల్‌బెల్ట్ ప్రచారంలో ప్రొఫెసర్ కోదండరామ్

రామగుండం,మే9: మోదీ ప్రభుత్వం సంపన్నులకు కొమ్ము కాస్తుందని టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఎంపీ ఎలక్షన్లలో బీజేపీ గెలిస్తే మళ్లీ ఎన్నికలు రావు అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు అధికారం పొందాలంటే ఓటుతో ఢిల్లీ సర్కార్ ను దించాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తరపున చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్, ఏఐటీయూసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య, సీనియర్ జర్నలిస్టు మ-ఎనీర్ తో కలిసి జైపూర్ మండలం ఇందారం ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్?కోదండరామ్?మాట్లాడుతూ 'మోదీ రామాలయం గుడి కట్టి ప్రపంచంలో గుర్తింపు వచ్చిందంటున్నడు. దేశం అభివృద్ధి అయిదంటున్నడు. బీజేపీ

మిగతా 2లో..

## మెదక్‌లో వెంకట్రామిరెడ్డిదే విజయం

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. గురువారం హరీశ్‌రావు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ద్వితీయ స్థానం బీజేపీనా, కాంగ్రెస్సా అనేది ఆ పార్టీలే తేల్చుకోవాలని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణలో బీజేపీ మతం పేరిట ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. మత రాజకీయాలు తెలంగాణలో నడవవని



మందలించారు. కాంగ్రెస్ చేసింది చెబితే అభ్యంతరం లేదని కానీ చేయనివి కూడా చెబుతూ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు, రుణమాఫీ అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దేవుళ్లమీద ఒట్లు పెడుతున్నారని.. ఇప్పుడు కూడా చెబుతున్నా పంద్రాగస్టులోగా ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామాకు తాను సిద్ధమని హరీశ్‌రావు మరోసారి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన సవాల్‌ను స్వీకరించకుండానే డైలాగ్‌లు కొడుతున్నారని సెటైర్లు విసిరారు. పబ్బం గడుపుకునే రాజకీయాలు చేస్తూ కేసీఆర్ పట్ల రేవంత్ అనుచితంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రెండు జాతీయ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. హిందువుల ఆస్తులు ముస్లింలకు ఇవ్వడం జరగదని.. రిజర్వేషన్లు తొలగించడం జరగదని చెప్పుకొచ్చారు. రెండు జాతీయ పార్టీలు ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. రేవంత్ ప్రభుత్వం రివర్స్‌లో నడుస్తోందని ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉంటుందని ప్రకటించారు. ఈ రోడ్ షో ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ఉంటుందని వెల్లడించారు.

# 420 హామీలు

మేయిన్ పేజీ తరువాయి..

విద్యార్థులకు 5 లక్షల గ్యారంటీ కార్డు ఇస్తామన్నారు.. ఎవరికైనా ఇచ్చిండ్రా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో మహిళలకు ఫ్రీ బస్సు మాత్రం నెరవేర్చారని కేసీఆర్ అన్నారు. ఈ స్కీమ్‌తో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని అన్నారు.గోదావరి నిండా బ్యారేజిలు కట్టి అమృతధారల్లాంటి నాలుగు జలధారలను ఈ కరీంనగర్ చుట్టూ నిర్మించామని కేసీఆర్ తెలిపారు. కానీ అవన్నీ ఇవాళ మాయమైనయని అన్నారు. మళ్లీ ఊళ్లళ్లకు బోరుబండ్లు వస్తున్నాయని.. పూడికలు తీసే క్రేన్లు వస్తున్నాయని.. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వచ్చినయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం ఉన్న కరెంటు ఎక్కడికిపోయిందని ప్రశ్నించారు. రెప్పపాటు కూడా పోకుండా తొమ్మిదేండ్లు కరెంటు ఇచ్చామని.. ఇప్పుడు ఎటు పోయిందని నిలదీశారు. మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడికి పోయినయని ప్రశ్నించారు. మళ్లీ బిందెలు పట్టుకుని పోవడం, ట్యాంకర్లు రావడం, చూస్తుంటే నాకే కండ్లళ్లకు నీళ్లు వస్తున్నాయి.. ఇవన్నీ చూస్తుంటే చాలా బాధ కలగుతుందని భావోద్వేగానికి గురయ్యారు. కరెంటు ఎక్కడికిపోయింది.. మంచినీళ్లు ఎక్కడికి పోయినయ్.. ఇదేం దుస్థితి. ఏం దౌర్భాగ్యం.. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగైదు నెలల్లోనే ఇంత ఆగమాగం ఎందుకు అవుతున్నామనేది ఆలోచించాలని ప్రజలకు సూచించారు. రైతుబంధు కింద 15వేలు ఇస్తామని నమ్మబలికి.. ఉన్న 10 వేలు ఇవ్వకుండా దాన్ని కూడా కింద మీద చేసి పరిస్థితి చేస్తున్నారని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత ఎమ్మెల్యేలు ఇచ్చిన కల్యాణ లక్ష్మీ వస్తుంది తప్ప.. కొత్త చెక్కులు ఇవ్వడం లేదన్నారు. 'మునుపు గరీబోళ్లకు రోగమో, నొప్పి వస్తే ఎమ్మెల్యే దగ్గరికి పోతే సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చేవి. ఇవాళ ఒక్క సీఎంఆర్ఎఫ్ చెక్కు కూడా ఇస్తలేరు. రేషన్ కార్డుల మీద సన్నబియ్యం ఇస్తామని చెప్పిండ్రు.. సన్న బియ్యం ఇవ్వట్లేదు. ఏ ఒక్క వాగ్దానం కూడా కాలేదు. అయ్యే పరిస్థితి కూడా లేదు.' అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఈ ప్రభుత్వం ఉంటదో.. ఊడుతదో.. ఏం జరుగుతదో తెలియదని అన్నారు. ఎమోషనల్ డ్రామాతో పదేళ్లుగా మోదీ నేతృత్వంలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఫూల్స్ చేస్తుందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆయన కరీంనగర్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీలు మీ ముందున్నయ్. ఇందులో దేశాన్ని పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ మీ ముందున్నది. ఒక్కటే మాట మనవి చేస్తున్న. పదేళ్లనాడు ఈ దేశానికి ప్రధానిమంత్రి అయ్యిండు. దగ్గర దగ్గర 150 హామీలు ఇచ్చిండు. ఏ ఒక్క హామీ అన్న నెరవేర్చిండా? సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ ఏమన్నా అయ్యిందా? దేశ్‌కా సత్యనాశ్ అయ్యింది. అచ్చేదిన్ రాలేదు కానీ.. సచ్చేదిన్ వచ్చినయ్. పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరల పెరిగినయ్. పేదలు బతకలేని పరిస్థితి వచ్చింది తప్ప అచ్చేదిన్ రాలేదు. వికసిత్ భారత్ కాలేదు కానీ.. విఫల భారత్ అయ్యింది' అంటూ మండిపడ్డారు.

దండంపెట్టి చెబుతున్నా ఆలోచించండి.. మాట్లాడితే పాకిస్తాన్‌ను చూపించాలి. పాకిస్తాన్ చిన్న దేశం. ఒక్క జాపట్ కొడితే 25 ఏళ్లు మన తెరువురాడు. వాణ్ణి చూపించి.. ఓ డ్రామా చేసి.. ఎమోషనల్ డ్రామా చేసి మనల్ని పది సంవత్సరాలు ఫూల్స్ చేస్తున్నరు. అందరూ దయచేసి ఆలోచన చేయాలి. ముఖ్యంగా యువకులు, విద్యావంతులు, మేథావులు, కరీంనగర్ పట్టణంలో, ఈ ప్రాంతంలో ఉన్న రచయితలకు దండంపెట్టి చెబుతున్న.. మోదీ చేసే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ క్యారీ అయితే.. ఈ దేశం ఇప్పటికే సర్వనాశనం అయ్యింది. మోదీకన్నా ముందున్న 14 మంది ప్రధానమంత్రులు కేవలం 55లక్షల కోట్ల అప్పు చేస్తే రూ.105లక్షల కోట్ల అప్పు చేసిండు. రూపాయి విలువ పడింది. ఎగుమతులు భారత్ నుంచి నిలిచిపోయాయి. దిగుమతులు భారీగా పెరిగాయి. విదేశీ మారకద్రవ్యం నిలువ తగ్గిపోయినయ్. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్కటీ చేయలేదు. ఏ ఒక్క వర్గానికి దళితులు, గిరిజనులకో, మహిళలకో, పేదలకో, మైనారిటీలకో.. రైతులకో మేలు జరుగలేదు' అని ఆరోపించారు. ఢిల్లీలో ధర్నా చేస్తే 750 మంది రైతులను మోదీ పొట్టనపట్టుకున్నడు. యూపీలో ఎన్నికలుంటే అదే రైతులకు క్షమాపణలు వేడుకొని.. గ్టటెక్కిండు. ఆయనకు అప్పుడు బిరుదు ఇచ్చారు. మాఫీకా సౌదాగర్ అని చెప్పి. ఈ రకంగా ఆయనకు ఓట్లు అక్కర ఉన్నప్పుడు.. డ్రామాలు, వేషాలు కట్టి ప్రజల మధ్య చీలికలు తెచ్చి.. మతవిద్వేషాలు పెంచి.. ఒకరకమైన ద్వేషపూరిత వాతావరణం నింపుతరు తప్ప బీజేపీ ఎజెండాలో పేదల మాటల ఉండదు. కార్పొరేట్ల కోసం రూ.15లక్షల కోట్ల ప్రజల సొమ్మును బ్యాంకు రుణాలను ఆయన అబ్బసొత్తులా మాఫీ చేసిండు కానీ.. రైతులకు రూపాయి ఇవ్వలేదు. ఎవ్వరికీ మేలు జరుగలేదు. అన్నీ వట్టి డైలాగులు.. డబ్బాలో రాళ్లువేసి ఊపినట్లుగా లొడలొడ ఊపుడు తప్ప ఏ ఒక్కమాట నిజం కాలేదు. దయచేసి నా మాటను ఆషామాషీగా తీసుకోకుండా మేధావులు, విజ్ఞులు ఆలోచించాలని కోరుతున్నా'నన్నారు కేసీఆర్. దమ్ముంటే చేయగలిగిందే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హితవు పలికారు. రైతుబంధు ఇస్తానని ఎన్నికలప్పుడు చెప్లేదని.. కానీ రైతులకు కావాలని తర్వాత చేశామని చెప్పారు. వడ్లు తడిసిపోయినా కొన్నామని.. రైతు చనిపోతే 5 లక్షల బీమా ఇచ్చామని చెప్పారు. కానీ ఇవాళ దాన్ని కూడా ఊడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదెకరాలు దాటినోళ్లకు రైతుబంధు ఇవ్వనని రేవంత్ రెడ్డి అంటున్నారని.. ఆరెకరాలు, ఏడెకరాలు ఉన్నోడు ఏం పాపం చేసిండ్రు అని ప్రశ్నించారు. పొలం దున్నినోళ్లకే రైతుబంధు ఇస్తారంట.. వాళ్లను ఎట్ల గుర్తుపడతావని అడిగారు. రైతుబంధు కావాలంటే మళ్లీ అధికారుల దగ్గరకు పోవాలి.. దున్నినట్టు సర్టిఫికెట్ అడగాలి.. దాని కోసం లంచం ఇవ్వాలి.. అంటే రైతుబంధు మొత్తం గోల్‌మాల్ చేసే కుట్రకు ప్రభుత్వం తెరలేపుతుందని మండిపడ్డారు. ' యాదవుల కోసం గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ పెట్టినం.. అప్పుడు కాంగ్రెస్ నేతలు మమ్మల్ని ఎగతాళి చేసిండ్రు..

కానీ యాదవ సోదరులకు ఎంత మేలు జరిగింది? మత్స్యకారులకు ఎంత మేలు జరిగింది? మేం గొల్ల, యాదవ సోదరులకు రెండు లక్షలు ఇస్తామని చెప్పి గొర్రెల పంపిణీ బంద్ చేసిండ్రు. తక్షణమే డీఏ ఇస్తామని ఉద్యోగులకు చెప్పారు.. నాలుగో డీఏ వచ్చింది తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. ఇటు ఉద్యోగులను, విద్యార్థులను, రైతులను, యాదవులను, మత్స్యకారులను, దళిత వర్గాల ప్రజలను అందర్నీ మోసం చేసిండ్రు. విద్యార్థులకు గత 5 నెలల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. 20 లక్షల విదేశీ విద్య నిధి పెడితే స్కాలర్‌షిప్‌లు ఆపేసిండ్రు. పూర్తి నిష్క్రియపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది' అని కేసీఆర్ అన్నారు. పైగా రాహుల్‌గాంధీ వచ్చి ప్రతి మహిళకు రూ.2500 ఇస్తున్నామని చెబుతున్నారు. రాహుల్ గాంధీ మాత్రమే కాదు..

కాంగ్రెస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు అల్కా లాంబా కూడా ఇదే చెబుతుంది. నారీ శక్తి మీటింగ్ పెట్టి రూ.2500 ఇస్తున్నామని చెబుతుందని తెలిపారు. ఇప్పటికీ మహిళలకు ఒక్క రూపాయి రాలేదు.. వచ్చే పరిస్థితి కూడా లేదని అన్నారు. ఎన్నికల ముందు బెల్ట్ షాపులు రద్దు చేస్తామని చెప్పారని కేసీఆర్ గుర్తు చేశారు. బెల్ట్ షాపులు రద్దు చేయలేదు కానీ మద్యం అమ్మకాలు మాత్రం పెరిగాయని అన్నారు. ముస్లిం మైనార్టీలను కూడా మోసం చేశారని ధ్వజమెత్తారు. కాబట్టి మంచివాళ్లకు ఓటేస్తే మంచి జరుగుతుంది.. మంచి పార్టీ గెలిస్తే మంచి జరుగుతుందని విజ్ఞతతో ఆలోచించాలని సూచించారు. ఉద్యమ కార్యకర్త వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. తన దగ్గర ఉన్న సర్వేల ప్రకారం వినోద్‌కుమార్ ఇప్పటికే 8 శాతం ముందంజలో ఉన్నారని చెప్పారు. వినోద్‌కుమార్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని చెప్పారు. ఈ నెల 13వ తేదీ వరకు ఇదే ఆవేశంతో ఉండి.. వినోద్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో అత్యధిక స్థానాల్లో బిజెపి విజయం

మొదటిపేజీ తరువాయి..

మెజారిటీతో గెలిపించాలని రాజస్థాన్ యువకులు, వ్యాపారులను కోరారు. రాజస్థాన్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని, అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నదని అన్నారు. తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉత్తరాది నుంచి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంస్కృతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలో రాజస్థానీయుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. నరేంద్రమోదీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ గ్రామానికి చేరాయని, వాటిని ప్రత్యక్షంగా అందుకుంటున్న లక్షలాది మంది ప్రజలు మరోసారి మోదీని ప్రధానమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజస్థాన్‌కు చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు నారాయణలాల్ పంచారియా, ఆహోర్ ఎమ్మెల్యే చంగన్‌సింగ్ రాజ్పుతోహి, చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ నాయకులు బొక్క నర్సింహారెడ్డి, డాక్టర్ ప్రేంరాజ్‌యాదవ్, టి.అంజన్‌కుమార్‌గౌడ్, వై.శ్రీధర్, పి.మల్లేశ్‌యాదవ్, ఎన్.మల్లారెడ్డి, జోగి రవి పాల్గొన్నారు.

## బిజెపి గెలిస్తే ఇవే చివరి ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

వచ్చాక అదానీ, అంబానీ ఆదాయం పెరిగింది. వాళ్లకు పన్ను రాయితీ, పబ్లిక్ సంస్థలు, గనులు ఇచ్చిండు. వాళ్లను వెంట విమానంలో దేశదేశాలకు తీసుకవెళ్లి కాంట్రాక్టులు ఇప్పించిండు. మరి ప్రజల ఆస్తులు ఎందుకు పెరగలేదు. ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేశాడా. 10 ఏళ్ల లో ప్రజాల ఆదాయం తగ్గింది. పన్నులు 300 శాతం పెరిగింది, 58 లక్షల జీఎస్టీ పన్ను ముక్కు పిండి వసూలు చేసింది. ప్రజల ఖర్చులు పెరిగాయి కానీ ఆదాయం తగ్గుతుంది' అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని చెన్నూరు వివేక్ వెంకటస్వామి అన్నారు. సింగరేణి కార్మికులను బీఆర్ఎస్ మోసం చేసిందన్నారు. 'ప్రధాని మోదీ రూ.16 లక్షల కోట్లు అదానీ, అంబానీలకు రుణమాఫీ చేశాడు. ప్రజలకు, రైతులకు ఏమి చేయలేదు. ప్రభుత్ రంగ సంస్థలు ఉండకుండా మోదీ కుట్రలు చేసిండు. ప్రశ్నించేవారిపై ఈడీ, ఐటీ దాడులతో అణిచివేయాలని చూస్తున్నరు. బీజేపీ విధానాలు రాజ్యాంగ వ్యతిరేకం. కేసీఆర్ ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిండు. ఈ ఏడాదిలోనే తెలంగాణలో 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తం. మందమర్రి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు ట్రైనింగ్ ఇస్తున్నం. .సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారెంటీల్లో ఐదింటిని అమలు చేశాం. ఎన్నికల కోడ్ తర్వాత మిగిలినవి అమలు చేస్తాం. రాహుల్ గాంధీ పాంచ్ న్యాయతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. వంశీని మీ సొంత కొడుకు, తమ్ముడు అనుకోని గెలిపించాలి' అని విజ్ఞప్తిచేశారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థివంశీకృష్ణ కార్మికుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి అని మాజీ ఎమ్మెల్సీ బి.వెంకట్రావు అన్నారు. 'బీజేపీకి ఎక్కువ సీట్లు వస్తే రాజ్యాంగం మార్చుతుంది. భవిష్యత్తు లో ఎన్నికలు ఉండవు. కాకా వెంకటస్వామి దయ వల్లనే పెన్షన్ వచ్చింది. 1997లో రూ. 1,297 కోట్ల సింగరేణి నష్టాల్లో ఉంటే ఎన్టీపీసీ నుంచి రూ 450 కోట్లు రుణం ఇప్పించి సంస్థను కాపాడారు' అని గుర్తు చేశారు. వంశీకృష్ణ పార్లమెంటులో ఉంటే సింగరేణి కార్మికులకు న్యాయం జరుగుతుందని ఏఐటీయూసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణికి నష్టం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు పరం చేస్తుండు. అదానీ, అంబానీలకు తక్కువకు అమ్ముతున్నడు. రామాలయం పేరుతో సెంటిమెంట్ తో లబ్ది పొందాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. ఆపార్టీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మార్చుతారు. త్వరలో కొత్త గనులు రావాలి. ఇన్కమ్ ట్యాక్స్ రద్దు, సొంతింటి పథకం కోసం కాంగ్రెస్ సర్కార్ చొరవ చూపాలి. ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను కార్మిక వర్గం భారీ మెజారిటీతో గెలిపించాలి' అని కోరారు.



## బసవ జయంతిని విజయవంతం చేయండి

**పాలకుర్తి, మే 09(ప్రజాజ్యోతి):-** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మినర్సింహాస్వామి దేవస్థానం పరిసరాలలోని సోమనాధ స్మృతివనంలో సోమనాధ కళాపీఠం ఆధ్వర్యంలో నేడు జరిగే '891వ ' బసవ జయంతి " ని విజయవంతం చేయాలని సోమనాధ కళాపీఠం అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై బసవేశ్వరుడికి నీరాజనం పలకాలని కోరారు.

## బిజెపి నుంచి కాంగ్రెస్ లోచేరిన బీజేవైఎం ఉపాధ్యక్షుడు బుచ్చిరాం

**నవాబుపేట్ మే 9 (ప్రజాజ్యోతి)** బిజెపి పార్టీ మతం పేరుతో చేస్తున్న రాజకీయాలు సిద్ధాంతాలు నచ్చక భాజపా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బీజేవైఎం ఉపాధ్యక్షులు బుచ్చిరాం



తెలిపారు. బాజాపాకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేనా భీమ్ భారత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్లల కోఆర్డినేటర్ కొమ్మిడి వెంకటారెడ్డి, నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రామచంద్రారెడ్డి, ఎల్లకొండ మాజీ వార్డు సభ్యులు, కావలి పరమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బేగరి ఆనందం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను వదిలి కమలంలో చేరిన నాయకులు

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోఆర్డినేటర్ వడ్ల నందు

**వికారాబాద్ ప్రతినిధి, మే 09(ప్రజాజ్యోతి):** వికారాబాద్ నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీలలో నుండి బిజెపిలోకి చేరికలు ఊపందుకున్నాయి. వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో గొట్టిముక్కుల కాంగ్రెస్ ఎంపిటిసి గోపాల్, నాసన్ పల్లి తాజా



మాజి సర్పంచ్ పద్మానాగిరెడ్డి జిన్నారం ఎంపీటీసీ బంద్యయ్య కోట్ పల్లి మండల కేంద్రంలో ఎన్కెపల్లి గ్రామానికి చెందిన బంట్వారం పిఎసిఎస్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, వార్డ్ మెంబర్ మాన్యయ్య, సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు నర్సింలు, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మోనాచారి, యాదగిరి వారి అనుచరులు 30 మంది టిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపిలో చేరారు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వసిత్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డిలు బిజెపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వికారాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ రోజురోజుకు పుంజుకుంటుందని బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి నియోజకవర్గము నుండి భారీ మెజార్టీ ఇచ్చి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర నాయకులు శివరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 17 ఎంపీలను గెలిపించాలి



మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో బిల్లు పాస్ కావాలంటే 272 మంది మద్దతు ఉండాలి కదా..? తెలంగాణ ఎలా తెస్తాడు అని హేళన చేశారు. కానీ 2004లో ఐదుగురు ఎంపీలు గెలిచారు. కేసీఆర్ ఢిల్లీకి పోయి 32 పార్టీలకు చెందిన 272 మంది ఎంపీలను ఒప్పించి 2014లో కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు.కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు.. రాహుల్ గాంధీ, మోదీ చెప్పింది చేస్తారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాంబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు.

అదానీ, అంబానీలు కాంగ్రెస్ పార్టీకి టెంపోల నిండా డబ్బు పంపుతుంటే ప్రధాని మోదీకి అత్యంత ఇష్టమైన ఈడీ, సీబీఐ, ఐటీ ఎందుకు మౌనంగా ఉన్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. వేములవాడలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'తెలంగాణ గడ్డ నుంచి నేను ఒకటి అడగాలనుకుంటున్నా. గడచిన ఐదేండ్లుగా అదానీ, అంబానీలపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్.. ఎన్నికల పక్రియ మొదలు కాగానే ఎందుకు మౌనం దాల్చిందో స్పష్టం చేయాలి. అదానీ, అంబానీ నుంచి ఎన్ని టెంపో లోడ్ల ధనం ముట్టింది..? ఏం ఒప్పందం కుదిరింది..? రాత్రికి రాత్రే అంబానీ, అదానీలపై ఆరోపణలు ఆగిపోయాయి' అని ప్రధాని మోదీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదిగా స్పందించారు. అదేవిధంగా నోట్ల రద్దు విఫల ప్రయత్నమని ప్రధాని మోదీ భావిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. ఎండలు మండిపోతుండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతన్న వేళ ఎడాపెడా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. రాష్ట్రంలో డిమాండ్‌కు సరిపోయినంతగా విద్యుత్ సరఫరా అవుతుందని కాంగ్రెస్ సర్కార్ చెబుతున్నప్పటికీ కరెంటు కోతలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ప్రజలంతా ఇన్వర్టర్లు, చార్జింగ్ బల్బులు, క్యాండిళ్లు, జనరేటర్లు, పవర్ బ్యాంకులు, టార్చిలైట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఇవే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది బీఆర్ ప్రభుత్వం కాదని.. కాంగ్రెస్ సర్కార్ అని గుర్తుంచుకోవాలన్నారు. మే 13న ఆలోచించి ఓటు వేయాలని చెప్పారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### -కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

**మౌలాలి, మే 9, (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరిలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ క్రియాశీల కంగా పని చేయాలని మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి కార్పొ రేటర్ తన కార్యాలయం లో బూత్ అధ్యక్షుల కో- ఆర్డినేషన్ కమిటీ సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా



కార్పొరేటర్ మాట్లాడుతూ...ఎన్నికల ప్రచారానికి గడువు ముగుస్తున్నందున, రాబోయే ఈ కొద్ది రోజులు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు మరింత అప్ర మత్తంగా ఉంటూ, సమ న్వయంతో వ్యవహరిం చాలని సూచించారు. విజ యమే లక్ష్యంగా మరింత ఉత్సాహంగా పని చేయా లని కోరారు. మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈట ల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకో వాల్సిన బాధ్యత మనంద రిపై ఉందన్నారు.

ఈ సమావే శానికి హజరైన గౌరవ అతిథులు, బీజేవై ఎం రాష్ట్ర మాజీ అధ్యక్షు డు భాను ప్రకాష్, ఈటల రాజేందర్ కుమారుడు ఈటెల వికాస్,సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, మాణిక్యరెడ్డిలు మాట్లాడుతూ... మౌలాలి లో చురుకైన అంకిత భావంతో పని చేసే బిజెపి నాయకులు,కార్యకర్తలు ఉండటంతో వాడ వాడ లా బీజేపీ ప్రచారం జోరు గా చేయగలుగుతున్నార ని ప్రత్యేకంగా వారిని అభినందించారు.



మీ ఉత్సాహం, బలం మల్కా జిగిరికి ప్రేరణ ఇస్తుందని చెప్పారు. దేశం సురక్షితంగా ఉండాలంటే కేంద్రంలో మళ్ళీ నరేంద్ర మోదీ ప్రధాని కావాలన్నారు. బిజెపి ప్రభుత్వమే రావాలని, అలాగే మల్కాజిగిరి అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్య ర్థి ఈటల రాజేందర్ విజ యం సాధించడం అవశ్య మన్నారు. ఈ సమావే శంలో బీజేపీ నేతలు గున్నాల చంద్రశేఖర్ యా దవ్, డివిజన్ అధ్యక్షుడు సాయిబాబు, పూలపల్లి జగదీష్ యాదవ్, భరత్ భూషణ్ యాదవ్,సింగం లింగారావు, వెంకటేష్,శివ తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లాను మార్చే కుట్రలు

### -జిల్లా కోసం మరో ఉద్యమానికి సిద్ధం
### -వికారాబాద్ జిల్లాను రద్దు చేస్తే ఊరుకోం
### -మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూర్ మే 9 ప్రజా జ్యోతి:** కొత్తగా ఏర్పాటైన జిల్లాలను రద్దు చేసే దిశగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కోసం ఎంతోమంది ఉద్యమించడంతోనే వికారాబాద్ జిల్లా ఏర్పాటుఅయిందని గుర్తు చేశారు. కేవలం ముఖ్యమంత్రి నియోజకవర్గాన్ని మహబూబ్నగర్లో విలీనం చేసే దిశగా అడుగులు వేయడంతోనే కొత్తగా ఏర్పడిన జిల్లాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని వెల్లడించారు . రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్, బిజెపిలకు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. వికారాబాద్ జిల్లాను రద్దు చేస్తే ప్రజలకు ఏ అవసరం వచ్చినా 75 కిలోమీటర్ల దూరం వెలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిస్తే వికారాబాద్ జిల్లాను కాపాడేందుకు ఉద్యమిస్తామని చెప్పారు. బిఆర్ఎస్ తరపున ఉద్యమించైనా జిల్లాను రద్దు చేయానియ్యమని అంతకుమించి మరో ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. జోనుల విషయంలో కూడ జిల్లాకు నష్టం జరిగిందనే విషయాన్నీ గుర్తించి జోగులాంబ జోను నుండి చార్మినార్ జోనులో కలిపించడం కోసం ఉద్యమించమన్నారు . మే 6న జిల్లాల సంఖ్యను కుదించునున్నట్లు పత్రికలలో సైతం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ వికారాబాద్ జిల్లాను ఏర్పాటు చేసి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. జిల్లాను రద్దుచేస్తే పాలన పరమైన సమస్యలు ప్రజలు ఎదురుకొక తప్పదు అన్నారు. ఇటి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## కారు దిగి కాంగ్రెస్ పార్టీలో 300 మంది భారీ చేరికలు

### అభివృద్ధికి ఆకర్షితులై కారు దిగి కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 9 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చౌడపూర్ మరియు మందిపాల్ జంట గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ



జెడ్పిటిసి మరియు ప్రస్తుత పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ మంజుల నాగరాజు మరియు బంసిలాల్,మాజీ ఎం.పి.టి.సి పుట్ట యాదయ్య,మాజీ సర్పంచ్ మిద్దె రాజయ్య,పరిగి ఆంజనేయులు,బంగారం పల్లి కేశవులు,వడ్డే కృష్ణయ్య,పల్లె గడ్డ శ్రీను,నాగరాజు అనుచరులు బి.ఆర్.ఎస్ పార్టీ నుండి 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీలో చేరిన పి.ఎ.సి.ఎస్ సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యారంటీల పథకాలను ప్రజలకు అందించటంలో వారు చేసే అభివృద్ధిని చూసి ఆకర్షితునై నేను కూడా ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసి అభివృద్ధి పథంలో మందిపాల్ గ్రామాన్ని,చౌడాపూర్ మండల కేంద్రాన్ని నడిపించడానికి ముందుడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్,కుల్కచర్ల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,పరిగి బ్లాక్ టు అధ్యక్షులుభరత్ కుమార్,జడ్పిటిసి సత్య హరిచంద్ర, అడ్వకేట్ రాజా గోవర్ధన్ రెడ్డి,దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్,శశింధర్ రెడ్డి,చౌడాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటల చెన్నయ్య,శివరాములు, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ రాము మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తో ఐదుగురికి జైలు శిక్ష

**-మరో తొమ్మిది మందికి జరిమానా**
**-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్**

**తాండూర్ మే 9 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణంలో బుధవారం రోజు పట్టణ పోలీసులు నిర్వహించిన తనిఖీలలో పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడపడంతో అట్టి వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడంతో తాండూర్ మున్సిఫ్ కోర్ట్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నామాల అశోక్ కేసును పరిశీలించిన తదుపరి అట్టి వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వ్యక్తులలో తాండూర్ మండలం మిట్టబాసుపల్లి గ్రామానికి చెందిన మొగులప్ప తండ్రి చంద్రప్ప, బషీరాబాద్ మండలం కూపన్ కొట్ గ్రామానికి చెందిన రాజు తండ్రి మోహన్, తాండూర్ మండలం కోటబాసుపల్లి గ్రామానికి రాజేష్ తండ్రి తిమ్మయ్య, తాండూర్ పట్టణానికి చెందిన భాను ప్రసాద్ తండ్రి నర్సింలు, ఎర్రవల్లి గ్రామానికి చెందిన నాగరాజు తండ్రి రామచంద్రయ్యలకు రెండు రోజులపాటు జైలు శిక్ష విధించినట్టు వెల్లడించారు. మరో తొమ్మిది మందికి ఒక్కొక్కరికి రూ 1000 రూపాయల జరిమానా విధించారని పేర్కొన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపితే ప్రమాదాల బారిన పడక తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా పోలీసుల తనిఖీలలో పట్టుపడిన వారిపై కేసు నమోదు చేయడంతో కటకటాల వెనక్కి వెళతారని హెచ్చరించారు.



# బసవేశ్వరుడు కారణజన్ముడు

### బసవ తత్వం శాశ్వతం.. నేడు 891వ బసవ జయంతి

కన్నడ నేలపై 12 వ శతాబ్దిలో ప్రభవించిన బసవేశ్వరుడు (క్రీ శ 1134 - 1196) కారణ




జన్ముడు. ఆదర్శ సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన పునీతుడు.

ప్రపంచంలో మొదటి సంసద సంస్థ (పార్లమెంట్) రూపకర్త. మాగ్న కార్ట కంటె ముందే వచనాల రూపంలో సరళ సంవిధానాన్ని అందించిన ముందు చూపరి. కార్ల్ మార్క్స్ కు ముందే సామ్యవాద సాకారానికి పాటు పడిన సమాజ సంస్కర్త. ఆచారాల పేరుతో పాతుకొన్న మూఢాచారాలను నిరసించిన హేతువాది. అస్పృశ్యత వంటి దురాచారాలను తునుమాడిన వీర శైవుడు. శివభక్తి అనే ఏక సూత్రంతో ప్రజలను ఏకం చేసిన విశ్వ గురువు.

ఈ విశ్వానికి అంతటికీ ఒకడే పరమేశ్వరుడు. ఈ మట్టి మీది మానవులంతా ఒకటే అని ప్రబోధించిండు. విశ్వానికి, పరమేశ్వరునికి ప్రతీకగా "ఇష్ట లింగ ధారణ" చేయాలని ప్రతిపాదించిండు. లింగ ధారణ చేసిన వారిని "శరణులు" అన్నడు. శరణులకు శివునికి అభేదం. లింగధారణకు కుల మత వర్గ లింగ వివక్ష లేదు. లింగాధారికి అన్ని వివక్షలను నిలదీసే అధికారం సిద్ధిస్తదని ఆశ్వాసన కల్పించిండు. ప్రకృతి తన విధిని తను ఎవరి ప్రమేయం లేకుండా నిరంతరం నిర్వహిస్తున్నది. అట్లే మనుషులు కూడా తమ విధులు తాము నిర్మోహంతో నిర్వహించాలని చెప్పిండు. దానికి ఆయన చెప్పిన మాట "కాయకం". కాయకంలో గొప్ప పని, చిన్న పని అని ఏమీ లేదు. అన్ని పనులూ ముఖ్యమే. కాయకంను ఆధ్యాత్మీకరించి "కాయకమే కైలాసం" అన్నడు. కాయకం ద్వారా లభించిన ప్రతిఫలాన్ని "ప్రసాదం" అన్నడు. అదనపు లబ్దిని స్వచ్ఛందంగా "శివ నిధి" కి సమర్పించాలన్నడు. ఆ సమర్పణ పేరు "దాసోహం". ఎంత గొప్ప ధార్మిక జీవన విధానం ఇది. ఫలితంగా నెలకొనే అంతరాలు లేని ఆదర్శ సమాజానికి "శరణ సంకులం" అని పేరు. ఇప్పుడు దేశానికి, ప్రపంచానికి కావలసింది ఈ శరణ సంకులమే!

కాయకమే బసవ తత్వానికి మూలం. ఈ తత్వం అవలంభించిన వారికి స్వీయ చైతన్యం కలుగుతది. ఆ స్వీయ చైతన్యం పేరు "అరివె". ఎవరికి వారికి చైతన్యమే గురువు లేదా "అరివె గురువు". శరణులు చేసేదే చెప్పాలె. ఆ భావన పేరు "నాడె నుడి". ఇంతటి ఆదర్శ మానవ సమాజం కోసం పరితపించిన బసవేశ్వరుని కార్య క్షేత్రమైన కల్యాణ కటకం లో గిట్టని వారి కుట్రల వల్ల హింస, అశాంతి చెలరేగింది. మనస్తాపంతో కూడల సంగమం చేరుకొని అక్కడనే లింగైక్యం పొందిండు. ఆయన భావజాలాన్ని పాటిస్తున్న అనుయాయులను వీర శైవులు లేదా లింగాయతులు అంటున్నరు. నిజానికి సర్వ మానవాళి అనుసరించ వలసిన జీవన విధానం బసవ తత్వం.

బసవేశ్వరుని, ఆయన సమకాలిక శరణుల చరిత్రను పాలకురికి సోమనాథుడు "బసవ పురాణం" పేరిట గ్రంథస్థం చేసిండు. బమ్మెర పోతనామాత్యుడు కూడా "వీరభద్ర విజయం" లో బసవుని స్తుతించిండు. కాల క్రమంలో బసవన్న ఆదర్శాలకు అనుయాయుల ఆచరణకు కొంత వ్యత్యాసం చోటు చేసుకుంటున్నది. బెంగళూరు లోని బసవ సమితి బసవేశ్వరుని వచనాలను పలు భాషలలో ప్రచురించింది. బసవేశ్వరుని వాస్తవ తత్వాన్ని ప్రొఫెసర్ ఎం ఎం కలబురిగి "మార్గ" అనే గ్రంథంలో ఆవిష్కరించిండు. అంబేద్కర్ ను కూడా ఆకట్టుకున్నది బసవ తత్వం. ఆదేశిక సూత్రాలకు అదే మూలం. ఆధునిక ప్రజాస్వామ్య రాజకీయాలలో ఆలంబన కావలసింది బసవ తత్వమే!



వ్యాసకర్త:
డాక్టర్ రాపోలు సత్యనారాయణ
ఫోన్: 9440163211

# బీజేపీ విజయానికి చేరికలే నిదర్శనం

### బైక్ ర్యాలీలతో గ్రామ గ్రామాన యువకుల పర్యటనలు

### ప్రజల, నాయకుల సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తున్న ఎంపీపీ బాలేశ్వర గుప్తాలి

### మండల వ్యాప్తంగా విస్తృత పర్యటనలతో బిజెపి విజయానికి పునాదులు వేస్తున్న ఎంపీపీ

యలాల్ మే 9 ప్రజా జ్యోతి

యాలాల మండల వ్యాప్తంగా బిజెపి ప్రచార పర్వం ప్రజాదరణతో ముందుకు సాగుతుంది. ఎంపీపీ బాలేశ్వర గుప్తా సారథ్యంలో నాయకులను, ప్రజలను



సమన్వయపరుచుకుంటూ ముందుకు సాగుతూ చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా యువత ముందుకు సాగుతోంది. గురువారం మండల పరిధిలోని ముకుందాపూర్ గ్రామంలో మన ఆ గ్రామ ఉప సర్పంచ్ రాజు ఎంపీపీ బాలేశ్వర గుప్త చేతుల మీదుగా భాజపా కండువా కప్పుకున్నారు. అనంతరం సంగం కుర్దు గ్రామంలో బైక్ ర్యాలీ ప్రారంభించారు. లక్ష్మీనారాయణపూర్, బెన్నూరు, జుంటుపల్లి, హాజీపూర్, కిష్టాపూర్, యాలాల్, గోరేపల్లి, దేవనూర్ తదితర గ్రామాలలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై బిజెపి విజయాన్ని విజయతీరాలకు చేర్చే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... బిజెపి అధిష్టానంపై ప్రతి ఒక్కరికి నమ్మకముందన్నారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరి మదిలో మోది తిరిగి దేశాన్ని పాటించాలని ఉ ందన్నారు. ఆ దిశగా పార్టీలకతీతంగా మోడీ నాయకత్వాన్ని బలపరచడం సంతోషంగా ఉందన్నారు. బిజెపి పార్టీపై నమ్మకం ఉంచి పార్టీ కండువా కప్పుకుంటున్న ప్రతి ఒక్కరిని పార్టీలోకి హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నామన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఏ విధంగా ఆపలేరో అదే విధంగా కమల వికాసాన్ని ఏ ఒక్కరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల బీజేవైఎం అధ్యక్షుడు మురళీధర్ బీజేవైఎం కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు ఆకుల శివకుమార్ శంకర్ రెడ్డి వెంకటేష్ అరుణ్ నారాయణరెడ్డి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడుదాం

### -డాక్టర్ సంపత్ కుమార్

**తాండూర్ మే 9 ప్రజా జ్యోతి :**

స్వాతంత్ర సమరయోధుడు మహారాణ ప్రతాప్ సింగ్ జయంతిని పురస్కరించుకొని శ్రీ బాలాజీ నర్సింగ్ నిర్వాహకుడు డాక్టర్ సపత్ కుమార్ 157 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.గురువారం రోజు తాండూర్ పట్టణ శివారులోని గల మహారాణ ప్రతాప్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాజపుత్రు సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సంపత్ కుమార్ హాజరై మహారాణ ప్రతాప్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి రాజ్ పుత్రు సమాజం వారు నిర్వహించిన రక్తదాన శిబిరంలో డాక్టర్ సంపత్ కుమార్ 157వ సారి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాజ్ పుత్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎక్ మామిడి గ్రామంలో జోరుగా సాగుతున్న కారు గుర్తు ప్రచారం.

### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం చారి.

**నవాబుపేట్ మే 9 (ప్రజా జ్యోతి)** నవాబు పేట్ మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో గురువారం రాత్రి పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే ధ్యేయంగా ఇంటింటి ప్రచారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



పురుషోత్తం చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ ని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ప్రగాఢ నమ్మకముతో ఇంటింటి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారంటీలతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ సంక్షేమ పథకాలను అమలుపరిచే విషయంలో విఫలమైందని పేర్కొన్నారు. అందుకే భాజపా కాంగ్రెస్ పార్టీలకు దీటైన సమాధానము చెప్పాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మన ప్రాంతాల అభివృద్ధి కోసం మనమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు మోసపోయిన మనము ఇకనుంచి మోసపోకూడదని ఎందుకంటే బి ఆర్ ఎస్ పార్టీ పేదల యొక్క కష్టసుఖాలు తెలుసుకొని మరి కావలసిన వనరులను నిధులు నియామకాలను సమకూర్చే పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని తెలిపారు. ఎల్లవేళలా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయాసపడేదే మన కెసిఆర్ అని అందుకే ఈ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కు రవికుమార్, ముక్కు ప్రభాకర్, షర్ఫోదిన్, చాకలి నరసింహులు, చనుగుముల వెంకటయ్య, చంద్రశేఖర్, రాజు, తోఫీక్, ఖాదర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువులోకదం తొక్కిన కాంగ్రెస్ - ఉత్సాహంగా ఉల్లాసంగా కార్యకర్తల ఇంటింటి ప్రచారం

**మోమిన్పేట్ మే 9 ప్రజా జ్యోతి :-**

కాంగ్రెస్ పార్టీ చేవేళ్ళ పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం యువ నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా



సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తలతో పాటు ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈసందర్భంగా సహకారంతో చేపట్టిన కాంగ్రెస్ ప్రచారంలో రోజు రోజుకు ఉత్సాహభరితంగా కొనసాగుతుందని చెప్పారు. గతంలో ఈ వార్డుకు ప్రత్యేకత ఉండేది ఎన్ని పార్టీలు వచ్చిన ఎన్ని ఎత్తుగడలు వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసమే ప్రస్తుతం ఈ నెల 13న జరగనున్న ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలిపించాలనిమరింత ఉత్సాహంగా ఉత్తేజభరితంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతు నివ్వాలని ప్రజలను అభ్యర్థించారు. తదితరులు ఉన్నారు నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలు దుర్గం చెరువు మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ఏ శాంతప్ప. నాగేష్ వెంకటేశం రాజు శివయ్య సురేష్ ఈరోజు మన శాసనసభలు గడ్డం ప్రసాద్ కుమార్ సీనియర్ నాయకుడు నరువతం రెడ్డి మోమిన్ పేట్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు శంకర్ యాదవ్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు వెంకటేశం రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది

# కొండ,కాసాని చేతిలో రంజిత్ రెడ్డికి ఓటమి తప్పదా...?

### - గత అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థుల ఓటమి కోసం పని చేసిన రంజిత్ రెడ్డి...?

- విపక్ష క్యాడర్ ప్రతీకారానికి ఓటమి తప్పదా...?
- సొంత క్యాడర్ ఆలోచనలో పడ్డారా...?
- రంజిత్ రెడ్డికి ప్రజలలోను కరువైన ఆదరణ!
- గెలుపు కష్టతరమే అంటున్న విశ్లేషకులు సీనియర్ నాయకులు.

ధారూర్ మే 09(ప్రజా జ్యోతి)

2019 సంవత్సరంలో పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ నుండి తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై 14,391,ఓట్లతో గెలుపొందారు.2023 నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ ఇన్చార్జిగా కొనసాగిన గడ్డం రంజిత్ రెడ్డి,వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థుల ను ఎలాగైనా ఓడించాలని పట్టుతో పనిచేసే మళ్లీ తిరిగి ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నుండి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పనిచేసి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరి ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంటు నుండి పోటీ చేస్తున్నారు.గత ఎన్నికలలో అతి తక్కువ మెజారిటీతో ఓటమిపాలైన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎలాగైనా చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగర వెయ్యాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.2019లో టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొంది 2024లో అదే స్థానం నుండి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డికి సొంత పార్టీ క్యాడర్ సహకరించడం లేదని తెలుస్తుంది.పైకి బాగానే ఉన్నా లోలోపల మాత్రం రగిలిపోతున్నట్లు తెలుస్తుంది.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు చేవెళ్లలో కష్టతరమే నని సీనియర్ నాయకులు రాజకీయ విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారుపదవిలో ఉన్నంతకాలం ప్రజలతో కలిసి ఉండే వారు కాదనే విమర్శలు తలెత్తుతున్నాయి గ్రామాలను సగానికి పైగా ప్రజలు ఆయనను గుర్తు పట్టడం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గుర్తు పడుతున్నారని ప్రజలు అంటున్నారు.చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డిని విపక్ష పార్టీలతో పాటు సొంత పార్టీ వాళ్లు కూడా సరిగ్గా సహకరిస్తాలేరని విమర్శలు వినిపిస్తున్నాయి. టిఆర్ఎస్ పార్టీలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా గెలిచి ప్రస్తుతం అదే స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డికి సొంత పార్టీ క్యాడర్ సహకరిస్తుందా లేదా అనేది వేచి చూడవలసిందే...? రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఈయన గెలుపు కష్టమే అని కొందరు అంటున్నారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలలో కలిసేవారు కాదని ముందు నుండి విమర్శలు ఉన్నాయి.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో



చేవెళ్ల, మహేశ్వరం,రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి,పరిగి,వికారాబాద్, తాండూర్, మొదలగు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.ఇందులో గత అసెంబ్లీ ఎన్నికలలో వికారాబాద్,పరిగి,తాండూర్, మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది.మిగతా మహేశ్వరం,రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి,చేవెళ్లలో భారత రాష్ట్ర సమితి విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి యువత చాలా మటుకు బిజెపి పార్టీ వైపు మలుపు తిరిగే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి.తను గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో చేరి పోటీలో నిలిచారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో రంజిత్ రెడ్డికి కొండ విశ్వేశ్వర్ రెడ్డి,కాసాని జ్ఞానేశ్వర్ చేతిలో ఓటమి తప్పదా....?అంటే అవునని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు యువకులు గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమి కోసం పనిచేసిన రంజిత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికలలో ఓటమి తప్పదా...?అసెంబ్లీ ఎన్నికలలో ఉన్న జోష్ పార్లమెంటు ఎన్నికలలో లేకపోవడానికి కారణం ఏమిటి...? ఎలాగైనా రంజిత్ రెడ్డి ఓటమిని చూడాలని బిఆర్ఎస్,బిజెపి,కంకణం కట్టుకొని పనిచేస్తున్నాట్లు తెలుస్తుంది.పదవిలో ఉన్న ఐదు సంవత్సరాలు కేవలం నాయకులకు మాత్రమే సన్నిహితంగా ఉండేవారు అని పార్టీ కార్యకర్తలను కూడా పలకరించేవారు కాదని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇలాంటి తరుణంలో ఈ ఎన్నికలలో విజయం సాధిస్తారా...?లేక ఓటమి తప్పదా...?అని ప్రజలు అనుకుంటున్నారు.గెలుపు అంత సులువుగా కాదని పలువురు అంటున్నారు ఓటర్ మహాశయులు చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో ఏ లాంటి తీర్పు ఇస్తారో అందరూ వేచి చూడవలసిందే నాని కొందరు సీనియర్ నాయకులు అంటున్నారు.

# ఆగస్టు తరువాత రుణమాఫీ అంటే మరోసారి మోసం చేయడమే

### - బిజెపి ఇచ్చే అక్షింతలు నెత్తిమీద వేసుకొని కారుకు ఓటేయండి

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బిసి బిడ్డనైనా నాకు ఒక అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్
- కాంగ్రెస్ కు ఓటేస్తే వికారాబాద్ జిల్లాను తొలగిస్తారు
- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిది, మే 09 (ప్రజా జ్యోతి):** ఆగస్టు తర్వాత రుణమాఫీ చేస్తామని అంటున్న కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికి అని ఆ పార్టీ వచ్చింది కరువు తెచ్చిందని, బిజెపి నాయకులు ఇచ్చిన అక్షింతలు నెత్తిమీద వేసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండ బాలకృష్ణ రెడ్డి గార్డెన్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ శాసనమండలి అధ్యక్షుడు స్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ సాధించడం కోసం కేసీఆర్ ప్రాణాన్ని పణంగా పెట్టారన్నారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా ప్రతి ఊరికి కాసాని జ్ఞానేశ్వర్ సుపరిచితమేనని, పేదవారికి,కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడం కాసాని నైజం అన్నారు. కెసిఆర్ ఆడబిడ్డల మహిళల నీటి కష్టాలు తీర్చేందుకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించారన్నారు. పది సంవత్సరాలుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని గాడిలో పెడితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 5 నెలల్లో రాష్ట్రాన్ని గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కరువును తెచ్చిదని, ఉచిత కరెంటు, 500 కు గ్యాస్ సిలిండర్ అంటూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను ఇంటికి పంపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మహిళలకు ఫ్రీ బస్సు పథకం పెట్టి, మహిళలకు గౌరవాన్ని తగ్గించిందని, మహిళలు కనిపిస్తే బస్సు ఆపడం లేదని అన్నారు.కేసీఆర్ చెప్పేదాకా రైతులకు సాగు నీరు అందించని కాంగ్రెస్ ఎం పరిపాలన చేస్తుందని చురకలంటించారు. కొత్తగా పెళ్లిళ్లు అయితే..లక్ష రూపాయలు తులం బంగారం ఎక్కడని ఓట్లడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిచాలని అన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వికారాబాద్ జిల్లాను ఇస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన జిల్లాను ఎత్తివేసే ఆలోచనలో కాంగ్రెస్ ఉందన్నారు.దాని కోసం మరో ఉద్యమం చేస్తామని అన్నారు. బిజెపి నాయకులు మోదీ రామాలయం అక్షింతల పేరుతో ఓట్లు అడుగుతున్నారని అక్షింతలు నెత్తి మీద వేసుకొని కారు గుర్తుకు ఓటెయ్యాలని మాజీ మంత్రి సూచించారు.కేసీఆర్ యాదగిరి గుట్టను కట్టిన గొప్ప భక్తుడు అని అన్నారు.బీజేపీ పాలమూరు రంగారెడ్డికి ఎందుకు జాతీయ హెూదా కల్పించలేదో, కాంగ్రెస్ దానిని పట్టించుకోవడం లేదో తెలియజేయాలని



అన్నారు.కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని అన్నారు.చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.... ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తరుణ్ గెలిపిస్తే చేవెళ్లపార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉండి ప్రజలకు ఎంతో సేవ చేశానని, ఇకముందు కూడా సేవ చేసేందుకు ప్రజలు అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి నాయకులకు బుద్ధి చెప్పాలని,కారుకు ఓటు వేయాలని కోరారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రజలలో ఇంకా ఉన్నాయని, కార్ కు ఓటు వేసి కేసిఆర్ రుణం తీర్చుకోవాలని, ఈవీయంలో ఒకటవ సంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, వికారాబాద్ బిఆర్ఎస్ అధ్యక్షులు మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈసారి బీసీ బిడ్డకు అవకాశం కల్పించారని, అణగారిన వర్గాలు అందరూ కాసాని కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కామాల్ రెడ్డి, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ కామాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, అనంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మద్దూర్ లో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

### ఆరు గ్యారంటీల అమలు అసాధ్యం:మాజీ ఎమ్మెల్యే మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే: 09నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నెం శ్రీనివాసరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నాడు.అని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్ బస్సు యాత్ర చేయడంతో భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు వేస్తున్నారాని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత కెసిఆర్ ఇచ్చే ఏ యొక్క పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన చేయడానికి చేతకాదని ఆరోపించారు గతంలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ సంపద పెంచి ప్రజలకు



పంచిందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.ఉచిత బస్సు తప్ప ఏ యొక్క హామీ నెరవేరలేదని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేస్తే రైతుబంధు రైతు బీమా కేసీఆర్ కిట్టు లాంటి అనేక అభివృద్ధి పథకాలు నిలిచిపోతాయని మీడియా సమావేశంలో అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఆగస్టు 15 వరకు రెండు లక్ష ల రుణమాఫీ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు అని అన్నారు.ప్రజలను నమ్మించేందుకు దేవుళ్ళ మీద ప్రమాణాలు చేస్తున్నారని,అది ఎన్నికల స్టంట్ గానే రైతులు గుర్తించారని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ లను అమలు చేయడం సాధ్యం కాదని,మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోస్గి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి,మద్దూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వంచర్ల గోపాల్, ఉద్యమకారుడు నీలి జనార్ధన్,శివు,రాములు, సాయిలు,నర్సిములు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన:జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే09:** నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థుల కోసం అన్ని సదుపాయాలు,సౌకర్యాలతో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.నారాయణపేట పట్టణంలోని బృందావన్ కాలనీలో గల గొల్ల బాలప్ప అపార్ట్ మెంట్ లో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం తయారు చేస్తున్న వసతి గృహాన్ని గురువారం కలెక్టర్ పరిశీలించారు.విశాలమైన గదులలో నలుగురు విద్యార్థులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఇంకా మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరి%శీ%టి%శీ%డెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, అపార్ట్ మెంట్ యజమాని గొల్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా ప్రజలలో నెరవేర్చలేరు

### -ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య.

### -చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం.

**నవాబుపేట్ మే 9 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబుపేట్ మండల పరిధిలోని మైతాబ్ ఖాన్ గూడ, లింగంపల్లి గ్రామలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏడు సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయము అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రెట్టింపు



చేస్తానన్న పెట్టుబడి నేటికి కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై రైతులకు బడుగు బలహీన వర్గాలకు పేదవారికి ఇంకా అందించకపోవడం పట్ల ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ డిసెంబర్ మాసంలోనే చేస్తామన్నా కాంగ్రెస్ పార్టీ ఆగస్టు 15 తేదీలోపు రైతు రుణమాఫీ చేస్తాం అని చెప్పడం ఇది ప్రజలను మోసం చేయడానికి తప్ప ఓట్ల కోసమే అడుగుతున్నారు తప్ప మరి ప్రజల రైతుల కష్టసుఖాలు తెలుసుకొని ఆదరించే ప్రభుత్వం కాదన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కావడం వల్ల మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ కావాలని ప్రజలు ఆయా గ్రామాలలో అంటున్నారని తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిస్తే ప్రజల కష్టాలు తొలగిపోతాయని జిల్లా పరిషత్ గా చేసిన ఆయనకు ప్రజలకు ఏమి కావాలో తెలుసు కాబట్టి బడుగు బలహీన వర్గాలు రైతులు పేదవారు అభివృద్ధి చెందుతారని తెలిపారు. అందుకోసం చేవెళ్ల నియోజకవర్గం లో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వరుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ప్రజలకి అందుబాటులో ఉండే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని తెలిపారు. ఆయన జిల్లా పరిషత్ చైర్మన్గా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినటువంటి వ్యక్తి కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీ పరమేశ్వర దేవాలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి,నవాబుపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం ఉపాధ్యక్షులు జి ప్రకాష్, పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మండల అధ్యక్షులు నాగిరెడ్డి, ఎంపీటీసీల మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుదర్శన్, మల్లేశం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శాంతి కుమార్, ప్రకాశం, ఖదీర్, ప్రకాష్, శ్రీనివాస్, వెంకటయ్య, గోపాల్, రాజేందర్ రెడ్డి, పరమయ్య, రవీందర్, శ్రీనివాస్, బాలరాజ్, పాండు గౌడ్, రహీం, కిరణ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో బారి బందోబస్తు ఏర్పాటు:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

### నేడు నారాయణపేట జిల్లాకు ప్రధానమంత్రి రాక

### 1000 మంది పోలీసు అధికారుల సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే09:** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.ప్రధానమంత్రి పర్యటన నారాయణపేట జిల్లా కేంద్రంలో మినీ స్టేడియం గ్రౌండ్ లో పబ్లిక్ మీటింగ్ ఉన్నందున అక్కడ ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నలుగురు ఎస్పీలు నారాయణ పేట,నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల ఎస్పీలతో మరియు అదనపు ఎస్పీ లు -04,డిఎస్పీ లు-09, సిఐ లు-30, %ూ×%లు-72,ఎఎస్సై,ఎచ్ సి లు -150,పిసి లు-550, ఎచ్ జి లు-200, మహిళ పోలీసులు-100, 04 రోప్ పార్టీలు, 04 టీఎస్ఎస్పి ప్లాటున్స్, ట్రైనీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు మొత్తం 1000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు.జిల్లా కేంద్రంలోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా నుండి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పర్యటన సందర్భంగా బందోబస్తు మొత్తం 11 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో ఉ ంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు.

**ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**

ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఎర్ర గుట్ట ఎలి ప్యాడ్ నుండి మినీ స్టేడియం గ్రౌండ్ పబ్లిక్ మీటింగ్ వెళ్లే మార్గం ఎక్లాస్పూర్ వై జంక్షన్, జీషన్ రెస్టారెంట్, పద్మజ భారత్ గ్యాస్,ఎంబి చర్చ్, పల్లవాగు వంతెన,సత్యనారాయణ చౌరస్తా మినీ స్టేడియం వరకు 2.30 గంటల నుండి 3.30 గంటల వరకు ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుంది అని మరియు 3.30 గంటల నుండి 4.30 లలో



మినీ స్టేడియం గ్రౌండ్ పబ్లిక్ మీటింగ్ నర్సిరెడ్డి చౌరస్తా నుండి, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, బావర్చి హోటల్, పళ్ళ వాగు వంతెన,ఏ క్లాస్ పూర్ వై జంక్షన్, అయ్యప్ప స్వామి దేవాలయం, ఏలిపాడ్ వరకు ఉంటుంది.పౌరులు గౌరవనీయులైన ప్రధానమంత్రి పైన పేర్కొన్న కార్యక్రమాలను గమనించి తదనుగుణంగా వారి కదలికలను ప్లాన్ చేసి పోలీసులకు సహకరించాల్సిందిగా ఎస్పీ కోరారు. ప్రధానమంత్రి పబ్లిక్ మీటింగ్ కు వచ్చే కార్యకర్తల వాహనాల పార్కింగ్ కోసం కోస్గి,మద్దూర్,దామరగిద్ద నుండి వచ్చే వాహనాలు భారం భావి వద్ద పార్కింగ్, మహబూబ్నగర్, మరికల్,ధన్వాడ నుండి వచ్చే వాహనాలకు మార్కెట్ యార్డ్ లో మరియు ఎస్ ఎల్ డిసి కాలేజీ గ్రౌండ్లో ఏర్పాటు,పగిడిమర్రి, వల్లంపల్లి రూట్ నుండి వచ్చే వాహనాలను జిపి శెట్టి ఫంక్షన్ హాల్ లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు ముఖ్యంగా పబ్లిక్ గ్యాలరీలో పార్కింగ్, రూఫ్ టాప్ సెంట్రీలు,ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్ దాస్, అదనపు ఎస్పీ లు నాగేంద్రుడు, గుణ శేఖర్, భారత్, డీఎస్పీలు మహేష్ మహేష్, శ్రీనివాసులు, సిఐ లు,ఎసై లు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## డీకే అరుణ గెలుపుకు కుర్వ సంఘం కమ్యూనిటీ కృషి చేయాలి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 09 (ప్రజా జ్యోతి):** ఈనెల 13న జరిగే మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపుకు కుర్వ సంఘం కమ్యూనిటీ కలిసికట్టుగా కృషి చేయాలని కుర్వ రజిత్ కుమార్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలోని 8వ వార్డులోని కొత్త గార్లపల్లి గ్రామంలో కుర్వ సంఘం కమ్యూనిటీతో నిర్వహించిన సమావేశంలో కుర్వ రజిత్ కుమార్, కాచ్వార్ ఎంపీటీసీ బలరాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుర్వ రజిత్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం కులస్తులకు గొర్ల పంపిణీ చేయకుండా మోసం చేసిందని, అదే విధంగా కురువ కులస్తులకు పంపిణీ చేయవలసిన గొర్ల పంపిణీ గురించి



ఆలోచన చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే కుర్వ సంఘం కమ్యూనిటీ సభ్యులు అంతా కలిసికట్టుగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారతీయ జనతా పార్టీ బలపరిచిన మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బలరాం రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్వ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై కాంగ్రెస్ రాయిగడ్డ 1వ వార్డులో ఇంటింటా ప్రచారం

- అబద్ధాల బి ఆర్ ఎస్ ను నమ్మకండి
- కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు

వనపర్తి టౌన్, మే 09 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1వ వార్డు రాయిగడ్డ వీధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు అభ్యర్థించారు. ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, మండ్ల దేవన్న నాయుడు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ఆధ్వర్యంలో



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీలను ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గడిచిన పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలపై భారీగా అప్పుల భారం మోపిందని విమర్శించారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేసి ఎంపీ ఎమ్మెల్యేలు మంత్రులు వేల కోట్లు ఆస్తులు సంపాదన మీద ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. తెలంగాణ కొరకు యువకులు విద్యార్థులు ఉద్యమకారులు తెలంగాణ కొరకు రోడ్లపై జై తెలంగాణ అంటూ పోలీస్ స్టేషన్లో లాంటి దెబ్బలు తిని పోలీస్ కేసులు అయ్యాయే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదనీ, అందుకొరకు బిఆర్ఎస్ పార్టీని కర్రు కాల్చి వాత పెట్టారనీ పేర్కొన్నారు. ప్రజలు రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిని ఈ రెండు పార్టీలను నమ్మే పరిస్థితి లేదనీ తెలంగాణ రాష్ట్రంలో 12 పైగా ఎంపీ స్థానాలను కాంగ్రెస్ గెలుపొందుతున్నామని మండ్ల దేవన్న నాయుడు ధీమా వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి కి భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వంశ మౌని మోహన్, ఆర్టిసి కిరణ్, బోయ నరసింహ, మోహన్ రాజ్, ఏటీఎం మహేష్, సుగురు భాస్కర్, చింటూ, మహిళలు, మహేశ్వరి, జ్యోతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ ప్రధాని అయితే మరో 5 గ్యారెంటీలను గ్రామంలో అమలు చేస్తాం

### వెల్టూరులో జన ప్రభంజనం
### ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భారీగా పాల్గొన్న ప్రజలు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 09(ప్రజా జ్యోతి ):** రాహుల్ గాంధీ ప్రధాని అయితే కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు..మరో 5 గ్యారెంటీలను గ్రామంలో అమలు చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి అన్నారు. గురువారం ఎంపీ ఎలక్షన్ ప్రచారంలో బాగంగా గ్రామానికి



వచ్చిన ఎమ్మెల్యే. మేఘారెడ్డికి గ్రామస్తులు డప్పుల వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని ప్రజలను కోరారు. వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో పాటు కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే మరో 5 గ్యారెంటీలను గ్రామంలో అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల ఎంపీపీ రఘు ప్రసాద్ మండల సమన్వయకర్త తూడి శ్రీనివాసరెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి అంశూ వర్మ, పెద్దమునగాల్చేడ్, చిన్న మునగాళ్ చెడ్, చిలుకటోన్ పల్లి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా చూడాలి

### ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు రానున్న 72 గంటలు అత్యంత కీలకం
### జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 09(ప్రజా జ్యోతి):** మే, 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించడానికి ఇప్పటి నుండి 24/7 నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఎన్ఫోర్స్మెంట్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఐ.డి. ఒ సి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజుకు ముందు 72 గంటల వ్యవధిలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలు, పూర్తిస్థాయి నిఘా పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఓటర్లకు ప్రలోభాలు పెట్టడం, ఓటర్లకు డబ్బులు, బహుమతులు, విందులు, మందు పంచే ప్రయత్నాలు జరగవచ్చని దీనిని అరికట్టేందుకు, బాధ్యులను పట్టుకునేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడ చిన్న అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ లేదా తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇక నుండి అన్ని ఎఫ్.ఎస్.టి., ఎస్ ఎస్.టి బృందాలు, పోలీస్, అబ్కారీ, కస్టమ్స్ అండ్ సేల్స్, ఐ.టి. బ్యాంకింగ్ అన్ని రంగాల అధికారులు డేగ కళ్ళతో నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు నుండి ఎక్కువ మొత్తం విత్డ్రా చేసిన



ఖారాదారులపై నిఘా పెట్టాలన్నారు. లిక్కర్ శాపుల యజమానులు ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు పెట్టాలని ఆదేశించారు. 1950 లేదా సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన అది ఏ స్థాయి అధికారి లేదా ఉద్యోగి అయిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. 48 గంటల ముందు నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు ఇవ్వడానికి వీలు లేదని, ఈ విషయంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని డి.పి ఆర్. ఓ ను ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, చలువ నీడ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మెంచు నగేష్, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ పద్మావతి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి సిద్దిపేట పై అంత వివక్షత ఎందుకు

కొమురవెల్లి, మే 09, (ప్రజాజ్యోతి ) తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదులకు అడుగులకు మడుగులు లోత్తిన రేవంత్ రెడ్డి. నేటి నీముఖ్యమంత్రి పదవి కెసిఆర్ తెలంగాణ ఉద్యమకారులు పెట్టిన బిక్షేనని మర్చిపోకు. సిద్దిపేటకు వచ్చి అవాకులు చవాకులు పేల్చి ఒక హామీ కూడా ఇవ్వకుండా మా సిద్దిపేటకు హరీష్ రావు తీసుకొచ్చిన వెటర్నరీ కాలేజ్ సగం నిర్మాణం జరిగినంక కక్ష సాధింపుతో నీ కొడంగల్ కు తీసుకుపోయింది నిజం కాదా ఇది సిద్దిపేట పై వివక్షత కాదా మా సిద్దిపేట ఉద్యమ సహచరులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు మీరు సిద్దిపేట అభివృద్ధిని కోరుకుంటే విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును బాగుపరచాలని అనుకుంటే రేవంత్ రెడ్డి సిద్దిపేట నుండి తీసుకెళ్లిన వెటర్నరీ కాలేజ్ ని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తారా. లేక సిద్దిపేట ద్రోహి రేవంత్ రెడ్డికి భజన చేస్తారా మీరే నిర్ణయించుకోండి. తెలంగాణ బతుకు చిత్రాన్ని మార్చిన బక్క పలుసని ఉక్కుమనిషి కెసిఆర్. ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమా పథకాలు తెలంగాణ ప్రతి ఇంటా కచ్చితంగా ఏదో ఓ రకంగా అందింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. కళ్యాణ లక్ష్మి. వృద్ధులకు. వికలాంగులకు. బీడీ కార్మికులకు. వితంతువులకు గీత నేత చేనేత. ప్రధానంగా రైతు రుణమాఫీ. రైతు బంధు. కెసిఆర్ కిట్టు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన దేశంలోనే మొట్టమొదటి ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం మాత్రమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను రైతు రుణమాఫీ లాంటి ఏ ఒక్క పథకాన్ని మొదలు పెట్టకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి మళ్లీ ప్రజలే తగిన బుద్ధి చెప్పే సమయం ఆసంధం అయినది. దీనికి నిదర్శనం కెసిఆర్ బస్సు యాత్రలో ప్రజలు తండోపతండాలుగా వచ్చి రేవంత్ రెడ్డి చెప్పిన దొంగ మాటలు నమ్మి మోసపోయామంటూ కన్నీరు పెట్టారు మళ్లీ మీరే రావాలి సార్ అని దండం పెట్టారు. ఇది చూసిన రేవంత్ సర్కార్ కెసిఆర్ కు ఇంత ఆదరణ వస్తుందని కసితో బస్సు యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తి కింద రేవంత్



రెడ్డి అహంకారాన్ని బొంద పెట్టుడు కాయం రేపు జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను చిత్తుగా ఓడించి తెలంగాణ అత్యుత్వాన్ని కాపాడుకుందాం కారు గుర్తుకు ఓటేసి ఉద్యమ స్ఫూర్తిని చాటుదాం కవి గాయకులు బిఆర్ఎస్ నాయకులు మద్దెల నర్సింలు నాయకులు సామల్ల గణేష్ పాల్గొన్నారు

# వెంకట్రామిరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

**జగదేవపూర్, మే 9(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. గురువారం తిమ్మాపూర్, అనంతసాగర్, మునిగడప, జగదేవపూర్ గ్రామాలలో బిఆర్ఎస్



నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిదేళ్ల పరిపాలనలో బిఆర్ఎస్ చేపట్టిన పలు సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందిస్తూ కారుకు ఓటేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా అంటే ఉద్యమాలకు పెట్టింది పేరని తెలంగాణ ఉద్యమం ఈ గడ్డ నుంచి పుట్టుకొచ్చిందని వివరించారు. అలాంటి ఉద్యమాల ఖిల్లాపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతుండనజ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. బిఆర్ఎస్ హాయంలో చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రస్తుతం ఉన్నాయని ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని వాపోయారు. మాజీ సీఎం కేసీఆర్ మెదక్ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని వివరించారు. పదేళ్ల పరిపాలనలో పచ్చని మాగాణిగా మారిన తెలంగాణ నేడు ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు మాట వినిపిస్తుందని, పార్లమెంటులో తెలంగాణ విభజన సమస్యలపై గళం ఎత్తలాంటే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రజా సేవ చేసేందుకు ఉద్యోగం వదిలి రాజకీయాలోకి వచ్చిన మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచిత స్టడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, పల్లెల్లో పేద విద్యార్థులకు ఉపాధి కల్పన కోసం వెంకట్రామిరెడ్డి ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కొండపోచమ్మ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, ఎంపిటీసిలు కావ్యదర్గయ్య, కవిత, కిరణ్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, నాయకులు సుమన్, లక్ష్మణ్, కుమార్, సత్యనారాయణ, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

## బిజెపి తో కలిసి ఉంటే కవిత అరెస్టు అయ్యేవారా ?

### ఎంపీ, ఎమ్మెల్యే ఒకే పార్టీ వ్యక్తులు ఉంటే ప్రజలకు మరింత సేవ చేస్తాం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్స్ లో ముస్లిం మైనార్టీల సమావేశంలో పాల్గొన్నారు మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఒక్క మైనార్టీ మంత్రి లేరు అని విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం మైనార్టీ నేత కు



ఇచ్చామన్నారు.కాంగ్రెస్ వచ్చింది కేసీఆర్ కిట్ పోయింది.. షాది ముభారక్ పోయింది.. తులం బంగారం జాడ లేకుండా పోయిందన్నారు.కేసీఆర్ ఒక సెక్యులర్ లీడర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచిన 4 వేల పెన్షన్ .. రైతులకు బోనస్ ఇవ్వడం లేదన్నారు.కరోనా సమయంలో ప్రతి కుటుంబానికి 10 కిలోల బియ్యం ఇచ్చామన్నారు.కాంగ్రెస్ కు ఓటేస్తే బిజెపి పార్టీకి లాభం అన్నారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో కర్ఫ్యూ లు లేవు, అల్లర్లు లేవన్నారు.బిజెపి తో కలిసి ఉంటే కవిత అరెస్టు అయ్యేవారా ? అని అన్నారు. బిజెపితో పోరాడుతుంది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు.సిద్దిపేటలో ఎంపీ, ఎమ్మెల్యే ఒకే పార్టీ వ్యక్తులు ఉంటే ప్రజలకు మరింత సేవ చేస్తామన్నారు.తెలంగాణ లో రెండు మూడు ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ ను 204 కు పెంచిన ఘనత కేసీఆర్ ది.అన్నారు వెంకట్రామిరెడ్డి చదువుకున్న వ్యక్తి,ఐఎఎస్ అధికారి.అని ప్రజలకు మంచి సేవ చేసే వ్యక్తి అన్నారు. రేవంత్ రెడ్డి బిజెపి పార్టీ తో ములాఖాత్ అయి బీఆర్ఎస్ లేకుండా చేయాలనీ చూస్తున్నాడు.అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల వద్ద కారు ప్రచారం జోరు,,,

### -ఎంపీపీ పాండు గౌడ్

**మర్కూక్ మే 09( ప్రజాజ్యోతి )**

మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద బిఆర్ఎస్ అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ఎంపీపీ పాండు గౌడ్ ప్రచారం నిర్వహించారు.ఉపాధి హామీ వద్ద పనిచేస్తూ కూలీల మన్నన పొందుతు ఎంపీపీ పాండు గౌడ్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి ని భారీ



మెజార్టీతో గెలిపించుకుందామని కూలీలతో ముచ్చటించారు.అనంతరం ఉపాధి హామీ వద్ద మాట్లాడుతూ ఈనెల 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకొని వెంకట్ రామ్ రెడ్డి 100 కోట్ల ట్రస్ట్ పేరుతో మెదక్ ను మరింత అభివృద్ధి చేసుకుందామని మరియు నిరుద్యోగ యువతకు నియోజకవర్గాల్లో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని ఉద్యోగ నైపుణ్యత అవకాశాలు కల్పించుకునేలా చేసుకుందామని అన్నారు. ప్రచారం వద్ద బ్యాలెట్ నమూనాను మరియు బ్యాలెట్ లో బిఆర్ఎస్ స్థానాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు.అనంతరంఎన్నికలకు మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉందని మరింత ఉత్సాహంతో ప్రచారం కొనసాగించాలని గ్రామ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, బిఆర్ఎస్ నాయకులు పిట్ల సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి రాజేష్ గౌడ్,చెక్కల రాములు,చెక్కల చంద్రం, దుర్గా ప్రసాద్ గౌడ్,జుట్టు సుధాకర్,చెక్కల కరుణాకర్ సిలివెరి శ్రీనివాస్ గౌడ్,అంబు గౌడ్,సోమ వెంకటేశం,ఎడెల్లి మల్లేశం,మేకల శ్రీనివాస్,చిన్న బోయిని లక్ష్మణ్,బాలస్వామి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

### -మండల అభివృద్ధికి సహకరించిన అధికారులు

### -ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్

**రాయపోల్ మే 9 ప్రజా జ్యోతి:**

రాయపోల్ మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని అప్పుడే మండలం అభివృద్ధి బాటలో నడుస్తుందని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు విడతలవారీగా గత మూడు నెలలుగా జరిగిన అభివృద్ధి నిధులు సమస్యలపై నివేదిక రూపంలో సమావేశానికి తెలియజేశారు. అనంతరం ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం కావడంతో గ్రామాలలో విద్యుత్ సమస్యలు, మంచినీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలు రావడం లేదని, సభ్యులు సభ దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే వేతనాలు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, మంచినీటి సౌకర్యం, నీడ వసతి కల్పించాలన్నారు. ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో రాయపోల్ మండలం 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ పదవి కాలం పూర్తి రెండు నెలలే ఉంది ఐదు సంవత్సరాల నుండి రాయపోల్ మండల కేంద్రం నుండి సిద్దిపేట జిల్లా కేంద్రానికి బస్సు కావాలని ప్రతి సర్వసభ్య సమావేశంలో చెప్పిన ఇప్పటివరకు ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అలాగే సర్పంచ్ల పదవీకాలం ఇప్పటికే ముగిసిందని ఎంపీటీసీల పదవి కాలం కూడా త్వరలో ముగిస్తుందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో మాకు సహకరించిన అధికారులకు, ప్రజా




ప్రతినిధులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో గ్రామాలలో సమస్యలన్నీ పరిష్కరించి రాయపోల్ మండల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్,ఎంఈఓ నర్సమ్మ, వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా,ఆర్ఐ భాను ప్రకాష్, ఎంపీటీసీలు వెంకటయ్య, లక్ష్మి, నాగలింగం, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఏపీఓ రాములు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల కేంద్రం నుండి దుబ్బాక వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన రాయపోల్ మండలం బిజెపి నాయకులు

### -రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్.

**రాయపోల్ మే 9 (ప్రజాజ్యోతి):**

మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిద్దామని రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం నుంచి దుబ్బాక వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవనేని రఘునందన్ రావును గెలిపించాలని మద్దతుగా రాయపోల్ మండల కేంద్రం నుంచి దుబ్బాక వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రఘునందన్ రావు నువ్వు గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పదవుల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు మారడం జరిగిందని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉండి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో రైతులను అరిగోసలు పెట్టి అక్రమంగా భూములు లాక్కొని నట్టేట ముంచిన ఘనత వెంకటరామిరెడ్డి అన్నారు. అలాంటి అభ్యర్థులకు ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే మెదక్ నియోజకవర్గాన్ని తాకట్టు పెడతారని మండిపడ్డారు. రఘునందన్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీల స్వామి, బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, మైనార్ట సెల్ మండల అధ్యక్షులు షాదుల్ ,బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిరెడ్డి, దళిత



మోర్చా మండల ఉపాధ్యక్షులు కరుణాకర్, ఓబీసీ మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు యాదగిరి, బీరయ్య, సాయికుమార్, మహేష్, శ్రీనివాస్, బాబు, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి

### సీపీఎం పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి ఐలాపురం రాజశేఖర్

**బాలానగర్, మే 09 (ప్రజా జ్యోతి) :**

బాలానగర్ లోని చారబండ రాజు కాలనీ లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటిటికీ కరపత్రాలు పంచుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ గా పోటీ చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది హస్తం గుర్తుకు ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. పదేండ్ల మోడీ పాలన ప్రజల సమస్యలను




పరిష్కరించడంలో విఫలమైంది. ఎమర్జెన్సీ ని మించిన నియంతృత్తో పోకడలు పోతున్నది. రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం లౌకిక విలువల మీద దాడి చేస్తున్నది, మతం పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తున్నది మత ప్రాతిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నది, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నది ఈసారి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి మతరాజ్యం స్థాపించాలని ప్రయత్నిస్తున్నదని అన్నారు. గత 50 ఏళ్లలో గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగింది, పెద్ద నోట్ల రద్దుతో లక్షలాదిమందికి ఉన్న ఉపాధి పోయింది అయినప్పటికీ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరింప చేయక కేంద్ర ప్రభుత్వం దీని మీద మరింత నీరుగార్చింది, దేశంలో ఆర్థిక అసమదలు పెరిగాయి, ఇప్పటికే 17.46 లక్షల కోట్ల బ్యాంకుల అప్పు ఎగవేసిన బడా బాబులకు మళ్లీ అప్లిచ్చేందుకు మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. పేదల స్థితిగతులు మాత్రం మరింత దిగజారుతున్నాయి.

దేశంలో నిత్యసరవస్తులు బగ్గుమంటున్నాయి, అవినీతి లేని బీజేపీ అని చెప్తూనే ఎలక్ట్రోలు బాండ్లతో అతిపెద్ద అవినీతి చేసిన బిజెపి ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు హెచ్చరించిన కూడా బిజెపిలో ఏ మాత్రం బుద్ధి మారలేదు ప్రజలు, కార్మికులు బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి .జగన్ పి. శంకర్ పి .రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షిద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

## –బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన.

**రాయపోల్ మే 9 ప్రజా జ్యోతి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి 400 స్థానాలు వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు తొలగిస్తామని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసి దళిత బహుజనులను చట్టసభలకు దూరం చేయాలని కుట్రతో బిజెపి ఎన్నికలలో పోటీ చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాయకముందు ఈ దేశంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలను మనుషులుగా చూడలేదని బడి గుడిలోకి రానీయకుండా అంటరానితనం పాటించడం జరిగిందన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు, చట్టాలు కల్పించబడ్డాయన్నారు. ఆ రిజర్వేషన్ల సహకారంతోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు చట్టసభలలో ప్రాతినిత్యం వయిస్తున్నారన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతం ప్రకారం చాతుర్వర్ణ, నిచ్చెనమెట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని కుట్ర చేస్తున్నారు. నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందినవాడని చెప్పుకుంటాడు తప్ప ఆయనే ఓసి సామాజిక వర్గానికి చెందినవాడన్నారు. బిజెపి ప్రభుత్వం హిందూ మతోన్మాద ముసుగులో ఓట్లు అడగడానికి వస్తున్నారు తప్ప దేశ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి,ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం లేదన్నారు. గతంలో ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధనం వెనక్కి తీసుకురావడం లాంటి ఎన్నో హామీలను ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. దేశ జనాభాలో అధిక శాతం హిందువులే ఉంటారని అలాంటి హిందువుల మధ్యనే విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా బిజెపి పార్టీ వ్యవహరిస్తుందన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా వాళ్ళు చేయబోయే అభివృద్ధి సంక్షేమం కొత్త పథకాలను ప్రవేశపెడతామని హామీ ఇచ్చి పోటీ చేస్తారని బిజెపి మాత్రం శ్రీరాముడు, హిందూ మతం పేరు చెప్పుకొని ఎన్నికలలో పోటీ చేస్తుందన్నారు. శ్రీరాముడు అందరికీ దేవుడేనని బిజెపి పార్టీ వాళ్లకి మాత్రమే దేవుడు కాదన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలలో గెలుపొందిన రఘునందన్ రావు కూడా ఎన్నో హామీలను ఇచ్చి అబద్ధ ప్రచారాలు చేసి గెలుపొందడం జరిగిందని,అది గుర్తించిన ప్రజలు ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమకారుడు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి అభివృద్ధి సంక్షేమ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపి పది సంవత్సరాలలో సంక్షేమ పాలన అందించడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి



హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన స్థాయి మరిచిపోయి అబద్ధాలు మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీని బదనాం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.కవులు, రచయితలు, ఉద్యోగులు, యువకులు సబ్బండ వర్గాలు ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గత 20 సంవత్సరాలుగా కలెక్టర్ గా ఉమ్మడి మెదక్ జిల్లాలో సేవలు అందించారని సేవా దృక్పథం ఉన్న వెంకటరామిరెడ్డిని గెలిపిస్తే మెదక్ నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొగుట కోఆప్షన్ సభ్యులు కలిమోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఆస బాబు, జక్కుల రాజు, చింతకింది మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక:**

కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీఎస్పీ కార్యకర్తలు జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు, తాజా మాజీ



దుద్దెడ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము స్వామి, బీఎస్పీ నాయకుడు మండల అధ్యక్షుడు కొమ్ము లక్ష్మణ్ , చినర్సు కర్ణాకర్, బాకీ రవి, పల్లె రాజశేఖర్, రోడ్డ ప్రవీణ్, పల్లె స్వామి, కొమ్ము నర్సింలు, అరుణ్, కర్ణాకర్, సాయి, పల్లె రాజు, బాలకృష్ణ, నాగరాజు, నరేష్, కృష్ణ తదితరులు చేరారు.

# మోడీకి దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేసుడే తప్ప వేములవాడ రాజన్నకు చిల్లిగవ్వ ఇవ్వలే..!

## వేములవాడ రాజన్నకు ఐదు వందల కోట్లు ఇయ్యిమంటే....,అరచేతిలో వైకుంఠం చూపించిపోయిన మోడీ

## –కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

## కోహెడ రోడ్ షో కార్యక్రమానికి హాజరు

**కోహెడ, మే 09(ప్రజా జ్యోతి)**

దేవుడి పేరుతో రాజకీయం చేసే ప్రధాని నరేంద్రమోడీ వేములవాడలో ఎన్నికల సభ కోసం వచ్చి రాజన్న ను దర్శించుకుని కనీసం రూ. 500ల కోట్లు అయినా ప్రకటించలేదని... ప్రధాని మోడీ వేములవాడ కు వచ్చి



రూపాయి హామీ ఇవ్వకుండా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి పోయారని...వారణాసి (కాశీ) ని వేల కోట్లతో అభివృద్ధి చేసిన మోడీ... దక్షిణకాశీ గా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్నకు ఎందుకు నిధులు కేటాయించలేదని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు.కోహెడ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు తో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. మోడీకి దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేసుడే తప్ప వేములవాడ రాజన్నకు చిల్లిగవ్వ ఇవ్వడం లేదన్నారు.బండి సంజయ్ తన రాజకీయ భవిష్యత్ కోసం మాత్రమే ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నాడే తప్ప...అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని పేర్కొన్నారు.బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు కొత్తలు తేలేదని...కనీసం ఒక్క గుడికి...బడికి నిధులు తేలేదని ఏం పని చేయని బండి సంజయ్ కి ఎందుకు ఓట్లు వేయాలని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మార్పు తెస్తామంటే ప్రజలు నమ్మి ఆగమయ్యారు..ఇప్పుడు మోసపోయారు.కేసీఆర్ ఉ న్నప్పుడు 24గంటల కరెంటు వచ్చేది...కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలతో మోటార్లు కాలుతున్నాయి.కాంగ్రెస్ తెచ్చిన మార్పుతో కరెంటు కోతలు వచ్చాయి.ప్రభుత్వ ఆస్పత్రిలో కేసీఆర్ కిట్ బంద్ అయ్యాయి...మళ్లీ ఊర్లలో సాగునీళ్లు, త్రాగునీళ్ల కష్టాలు వచ్చాయి.రైతులకు ఇప్పటి వరకు రైతు బంధు ఇయ్యలేదు కాంగ్రెస్ ప్రభుత్వం,నన్ను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ కు స్కిల్ డెవలప్ మేంట్ సెంటర్ తిసుకొస్తా కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు



కళ్యాణలక్ష్మీ ద్వారా లక్ష వచ్చేదికాంగ్రెస్ వచ్చాక కళ్యాణలక్ష్మీ బంద్ అయింది...తులం బంగారం ఎగబెట్టారు.కాంగ్రెస్ పాలనలో సిమెంట్, స్టీల్ తో పాటు నిత్యావసర ధరలు పెరిగాయి.కాంగ్రెస్ వంద రూపాయల బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయి...ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ దేవుళ్లపై ఒట్లు వేసుడు మొదలుపెట్టాడు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లు వంద రోజుల్లో అమలు చేస్తామని...నూట యాభై రోజులైనా చేతులెత్తేశారు.డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని..ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నాడు.సీఎం రేవంత్ రెడ్డి ఏ గుడి దగ్గరకు పోతే ఆ దేవుడి మీద ఒట్టు వేస్తున్నాడు.సీఎం రేవంత్ రెడ్డి అన్నీ జూటా మాటలు చెపుతున్నాడు.మహాలక్ష్మి ద్వారా మహిళలకు 2500 ఇస్తానని ఇస్తాలేరు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు ఓట్లు అడగటానికి వస్తే మహాలక్ష్మి 2500లు, 4000ల పెన్షన్ ఇచ్చాకనే ఓట్లకు రమ్మనాలి

సీఎం రేవంత్ రెడ్డి మే 9 వరకు రైతుభరోసా మిగిలిన డబ్బులు వేస్తానని మాట్లాడటం విడ్డూరంగా ఉంది.కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 11 సార్లు 72000ల కోట్ల రూపాయలు రైతులకు రైతుబంధు ఇచ్చారు..కరోన కష్టకాలంలో ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ చేసి రైతులకు డబ్బులు ఇచ్చాం..,గ్రామాల్లో ధాన్యం కొనడం లేదు...రైతులకు భోనస్ ఇచ్చే పరిస్థితి లేదురైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు ఇచ్చి మోసం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాలను మోసం చేశారు.ప్రజలు తప్పిపోయి మళ్లీ కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే దొంగలకు సద్దికట్టినట్లు అవుతుంది. బీడీ కార్మికులకు కాంగ్రెస్, బిజెపి లు ఏం చేయలేదు....కేసీఆర్ సీఎం అయ్యాక 2వేల పెన్షన్ ఇచ్చి ఆదుకున్నారు..

బండి సంజయ్ ఐదేళ్లలో ఏం చేశారు..!

బీడీ కార్మికులకు బిజెపి పీఎఫ్ పెన్షన్ రాకుండా చేశారు.దొంగ మాటల కాంగ్రెస్, బిజెపిలను నమ్మి ప్రజలు మోసపోవద్దు.బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తుంది.మోటార్లకు మీటర్లు పెట్టుమన్న పార్టీ బిజెపి.,ఎన్నడూ రైతులు, పేద ప్రజల కోసం ఏనాడు ఆలోచన చేయలేదు.కరీంనగర్–మనోహరబాద్ కు రైల్వేలైన్ ను తెచ్చాను అని రోడ్ షోలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కీర్తి సురేష్, రవిందర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీవారి,పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటస్వామి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి,నాయకులు మహేందర్, శ్రీకాంత్, లక్ష్మణ్, రహీం, కుమారస్వామి, శంకర్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి

**నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం..**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**నందిగామ, మే 09(ప్రజాజ్యోతి):**
మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే. గత పది సంవత్సరాలుగా బీజేపీ పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని అన్నారు. కేంద్రం మాత్రం జీఎస్టీ ద్వారా 38 లక్షల కోట్లు అదనపు ఆదాయాన్ని ఖజానా లో నింపుకున్నట్లు వివరించారు. పెట్రోల్, డీజిల్ ధరల పన్నుల రూపంలో 16 లక్షల కోట్లు అదనంగా వసూలు చేశారని అన్నారు. కాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉ ందని, అందుకోసం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి సతీమణి ఆశ్లేష రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మామిడిపల్లి గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జోగిపేటలో కాంగ్రేస్ ప్రచారానికి మంచి స్పందన

-15,17 వార్డుల్లో ఇంటింటి ప్రచారం
-పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు

**అందోల్, మే 09 (ప్రజాజ్యోతి):**
అంద్కుల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15, 17 వార్డుల్లో జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు మద్దతుగా నిర్వహించిన





కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి మంచి స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఈ వార్డుల్లోని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయమని అభ్యర్థించారు. 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రంగ సురేష్, సురేందర్‌గౌడ్, దుర్గేష్, చందర్, కోఆప్షన్ సభ్యుడు అల్లె శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మన్, మాజీ ఎంపీటీసీ డీజీ వెంకటేశ్, మాజీ వార్డు సభ్యుడు పి.ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆగస్టు 15వ తేదీలోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని కౌన్సిలర్లు వివరించారు. పదేళ్లలో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ నియోజకవర్గానికి చేసిందేమిలేదని విమర్శించారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంద్యాల రాములు, కోఆప్షన్ సభ్యుడు గోహేర్‌అలీ, కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, గుర్రం కృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు తుడం యాదయ్య, సత్తయ్య, మురళీ మైనార్టీ నాయకులు, అలీ అబ్బాస్, రజక సంఘం నాయకులు రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ విజయం తథ్యం

- ప్రజలంతా మళ్లీ కేసీఆర్ ను కోరుకుంటున్నారు
- మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్
- గ్రామాలలో జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచారం

**చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి):**
గ్రామాలలో బిఆర్ఎస్ ప్రచారం జోరందుకుంది. పార్లమెంట్ ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో నాయకులు గ్రామాలలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామాలలో ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు చేవెళ్ల మండలం పల్గుట్ట, కందవాడ, నారాయణదాసుగూడ, లొద్ది,





కేసారం, దేవరంపల్లి గ్రామాలలో కారు గుర్తుకే ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. కందవాడ అరుణ్ కుమార్, దేవరంపల్లిలో మాజీ సర్పంచ్ నరహరి రెడ్డి ఆధ్వర్యంలో కనీస వేతనాల సంఘం చైర్మన్ నారాయణ, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ... గ్రామాలలో ప్రజలంతా కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామని ప్రజలు బాధపడుతున్నారని ప్రజలు తమతో ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎప్పుడైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందో అప్పటినుంచి ప్రజలు కష్టాల పాలయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిందని అన్నారు. బలహీన వర్గాలకు ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మోసపూరితమైన హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని బిఆర్ఎస్ పాలనకంటే ఇంకా మంచి పాలన అందిస్తారని ప్రజలు భావించారని కానీ కాంగ్రెస్ రాగానే కరెంటు కోతలు నీళ్ల కష్టాలు మొదలైనయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుడు మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. 10 ఏళ్లు బిజెపి తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. తెలంగాణకు రావలసిన నిధులను పక్క రాష్ట్రాలకు మళ్ళించారని ఒక ఐఐటి, ఒక నవోదయ పాఠశాల, ఒక ఆసుపత్రి గాని ప్రాజెక్టులకు జాతీయ హోదా గాని ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మరి ఎందుకు బిజెపి ఓటేయాలో చెప్పాలన్నారు. బీసీ ముద్దుబిడ్డ బీసీల అభివృద్ధి కొరకు నిరంతరం పోరాటం చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు అని అన్నారు. పరిపాలన పట్ల అనుభవం ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా జడ్పీ చైర్పర్సన్గా ఉమ్మడి జిల్లాకు సేవలందించిన కాసానిని గెలిపించాలన్నారు. కాసాని గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మద్దెల చింటు, దండు సత్యం, మాజీ సర్పంచులు శంకర్, రాజు, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి, వెంకటయ్య, కసిరే వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, ఎర్రోళ్ల మహేందర్, ఉద్యమ నాయకుడు శేరి రాజు, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు వెంకటేష్, మహేష్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, అల్లాడ నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బ్యాగరి సత్యం, ముడిమ్యాల ఉప మాజీ ఉ పసర్పంచ్ షేక్ ఆరిఫ్ మియా, ఇర్ల పల్లి ఉపసర్పంచ్ స్వర్ణలత భాస్కర్, పురుషోత్తం, వెంకటేష్, ముకరం రాజు, కుమార్, విజయ్, రాజు, గడ్డమీది శేఖర్, ప్రవీణ్, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లేష్, శేఖర్, చారి, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ కు బీసీల మద్దతు

- బీసీలందరూ కాసానికి మద్దతుగా నిలువలే
- కాసానిని బారీ మెజార్టీతో గెలిపించుకుంటాం - బీసీ సంఘాల నాయకులు

చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి):
బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి బీసీ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ సంఘాల నాయకులు తెలిపారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని బర్కల రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరే వెంకటేష్ అధ్యక్షతన కాసాని జ్ఞానేశ్వర్ కు బీసీలు మరియు బలహీన వర్గాల మద్దతు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాంబాబు యాదవ్ మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, గౌడ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ... కాసాని జ్ఞానేశ్వర్ 96 బలహీన వర్గాల కులాలను ఐక్యం చేసి వారి అభ్యున్నతికి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంటులో 15 సంవత్సరాల తర్వాత ఒక బీసీ నాయకుడికి అవకాశం వచ్చిందని పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీలంతా ఏకమై బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ లో భారీ మెజార్ తో గెలిపించుకోవాలన్నారు. ఇప్పటివరకు ఎవరెవరికో ఓటు వేసి గెలిపించామని ఇప్పుడు మనకు అవకాశం వచ్చిందని మన ఓటు మనకే వేసుకుని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. బీసీలను రాజకీయంగా అణచివేస్తున్న పార్టీలను తరిమికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తోనే బీసీల సంక్షేమ అభివృద్ధి సాధ్యమని 17 ఎంపీ స్థానాలలో ఐదు ఎంపి స్థానాలు బీసీలకు కేటాయించి బీసీల పట్ల కెసిఆర్ చిత్తశుద్ధిని చూపించుకున్నారని అన్నారు. కావున బిఆర్ఎస్ పార్టీకే బీసీలు అండగా నిలబడి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరడి నరసింహులు, దండు సత్యం, నర్సింలు, ఎదిరేరాములు, కుమార్, ముకుందం, కేసారం శ్రీనివాస్, ఎర్రోళ్ల మహేందర్, ఉరడి రాంప్రసాద్, శ్రీనివాస్, వివిధ మండలాల గ్రామాల బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

**-పేదల సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**-13న జరిగే ఎన్నికలలో 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్**

**మొయినాబాద్ మే 9 ( ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ విజయాన్ని ఎవ్వరూ కూడా ఆపలేరని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ దీమా వ్యక్తం చేశారు. బిజెపి. బీఆర్ఎస్. ఎన్ని ఎత్తిగడ్డలు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని చెప్పారు. ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని చెప్పారు. దేశవ్యాప్తంగా పేద ప్రజలు ఇందిరమ్మ పాలన కావాలంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం ప్రజా జ్యోతి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ...



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రైతులకు ఏకకాలం రూ.2 లక్షల రుణమాఫీ. ఇల్లు లేని పేదవాడికి 5 లక్షల సహాయంతో ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పేదల కోసం ఆలోచించని బిజెపి నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని విమర్శించారు. మరోసారి ప్రజలలో మోసం చేసే దిశగా బిజెపి ఎత్తుగడ్డలు చేస్తుందని విమర్శించారు. బిజెపి నాయకులు ఎన్ని మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ వెంటే జనాలు ఉన్నారని రాజేందర్ గౌడ్ ధీమ వ్యక్తం చేశారు. చేవెళ్ల గడ్డ పైన ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులను కార్యకర్తలను కోరారు.

## బిఆర్ఎస్ తోనే రాష్ట్రాభివృద్ధి

**మల్లాపూర్,తీగాపూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం.**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.**

**కొత్తూరు మే 09 (ప్రజా జ్యోతి)**

బిఆర్ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు.మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మండల పార్టీ





అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైతుందని పేర్కొన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిర్ర మధు-సూదన్ రావు, మైసగల్ల రమేష్, కళ్లెం నరసింహారెడ్డి, చెన్నారెడ్డి, పాతులావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ధర్మాన్ని అధర్మానికి జరుగుతున్న యుద్ధం

**- బీసీ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించండి**

**- కాంగ్రెస్ పాలనలో కరెంటు పోయి ఇన్వేటర్లు వచ్చాయి**

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ధూమ్ ధామ్ గా సాగిన బిఆర్ఎస్ నాయకుల ప్రచారం**

**చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పార్లమెంట్లో జరుగుతున్న ఎన్నిక ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ళ మండలం మల్కాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ



ఎన్నికల ప్రచారం ధూమ్ ధంగా కొనసాగింది. ఇంటింటి ప్రచారానికి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై కార్యకర్తలతో కలిసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. 15 సంవత్సరాలు చేవెళ్ళ పార్లమెంట్ సూదిని జైపాల్ రెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గడ్డం రంజిత్ రెడ్డి పాలించారు. 15 సంవత్సరాల తర్వాత బిసి బిడ్డకు వచ్చిన అవకాశం ఇచ్చారన్నారు. అలాంటి అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. 96 కులాల బిసి బిడ్డలు కాసానిని గెలిపించవలసిన అవసరం ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పోగానే కరెంట్ కష్టాలు మొదలయ్యాయన్నారు. కరెంట్ పోయి ఇన్వార్టర్ లు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో మల్కాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. మల్కాపూర్ మాజీ సర్పంచ్ శివా రెడ్డి మాట్లాడుతూ... బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్ కు బడుగు



బలహీన వర్గాల ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. ఢిల్లీకి రాజు ఎవరైనా చేవెల్లకు మాత్రం ఎమ్మెల్యే కాలే యాదయ్యనే అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ రావు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహాయ సహకారంతో గ్రామానికి కావలసిన నిధులుకొట్లాడి తెస్తానన్నారు. మీ బిడ్డగా ఒక అన్నగా మల్కాపూర్ గ్రామ ప్రజలు తనను ఐదు సంవత్సరాలు ఆదరించారన్నారు. పదవి ముఖ్యం కాదని పదవి ఉన్నా లేకున్నా గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా శివారెడ్డి ఉన్నాడని మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ, దేశమొల్ల ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి ఎంపీపీ మంగలి బాలరాజ్, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ జాఫర్, కుమార్, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు తాండ్ర శ్రావణ్ రెడ్డి

**కొత్తూరు మే 09 (ప్రజా జ్యోతి)**

ఏకాంతాన్ని ఇష్టపడు అది నిన్ను ఒంటరితనాన్ని దూరం చేస్తుంది కాలంతో స్నేహం చెయ్యి ప్రతి క్షణం తోడుగా ఉంటుంది భవిష్యత్తుకి ప్రేమని పంచు అది నీ జీవిత గమ్యానికి దారి చూపిస్తుంది.. నీ కన్నీటికి ధైర్యం నేర్పు కష్టం కూడా నీకు దాసోహం అవుతుంది.. మంచికి మానవత్వానికి మారుపేరు పిలిస్తే పలికే ఆత్మీయ స్నేహితులు కాంగ్రెస్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి అని పలువురు కొనియాడారు. కేశంపేట జెడ్పిటిసి విశాల భర్త తాండ్ర శ్రావణ్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామస్తుల మధ్య కేశంపేట మండలం పాపిరెడ్డి గూడెం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డీ, పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి సతీమణి ఆశ్లేష రెడ్డీ, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి ఫరూక్ నగర్ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి కేశంపేట మండల ఇన్చార్జ్ ఇబ్రహీం మధురాపురం ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి యువ నాయకులు జాంగారి రవి, సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి తదితర నేతలు తాండ్ర శ్రావణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు శ్రావణ్ రెడ్డి విశాలా దంపతులను శాలువా కులమాలలతో సత్కరించారు. మంచికి మారుపేరుగా నియోజకవర్గంలో ఎన్నో సేవలు అందిస్తున్న శ్రావణ్ రెడ్డి దంపతులు అభినందనీయులని పలువురు కొనియాడారు.

శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు కెపి కాంగ్రెస్ నేత తాండ్ర శ్రావణ్ రెడ్డి



జన్మదినం సందర్భంగా పాపిరెడ్డి గూడా గ్రామంలోని ఆయన స్వగృహంలో జర్నలిస్టు కేపీ, కొత్తూరు జర్నలిస్ట్ మధుసూదన్ గౌడ్ కలుసుకొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా పూల బొకేతో సన్మానించారు. మనసున్న మారాజుగా అందరికీ సుపరిచితులుగా ఒక మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి శ్రావణ్ రెడ్డి అని వారు అభినందించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసిన ఘనత కెసిఆర్ దే..

**మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య**

**సిద్దాపూర్ లో జోరుగా ఇంటింటి ప్రచారం**

**కొత్తూరు మే 09 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను ఏలాంటి భేదభావం లేకుండా సమానంగా చూసుకున్నారని మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య అన్నారు. కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేసీఆర్ ఏర్పాటైన 10 సంవత్సరాలలో ఒక వైపు అభివృధి, మరోవైపు సంక్షేమ పథకాలు ప్రజలు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు పాండు,నరసింహ విలేజ్ ప్రెసిడెంట్ రెడ్యా నాయక్,మోడీ రమేష్,శ్రీను, పోస్పురి శ్రీను,మూడవత్ రాజు, ధర్మ సత్తయ్య,నజీర్,మల్లేష్, బైండ్ల శ్రీకాంత్,లింగనోళ్ల యాదయ్య,దుబ్బల మైసయ్య, రామయ్య,నాన్న నాయక్, పట్నం పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజ్గిరి ప్రజలు చైతన్యవంతులు

**వక్ఫ్‌బోర్డ్ తెచ్చింది కాంగ్రెస్**
**370 ఆర్టికల్ తీసుకొచ్చింది కాంగ్రెస్**
**35 ఏ తీసుకొచ్చింది కాంగ్రెస్**
**ముస్లిం రిజర్వేషన్లు పెట్టింది కాంగ్రెస్**
**ముస్లింలకు మాత్రమే రంజాన్ తోఫా ఇచ్చింది బిఆర్ఎస్**

**కాప్రా జవహర్ నగర్ మే 9 (ప్రజా జ్యోతి)**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షులు కమలా చారి ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మాయమాటలతో రెండు సార్లు అధికారం చేపట్టిన కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని రూ.7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. బిజెపి మతతత్వ, హిందువుల పార్టీ అనే వారికి గత పది సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం భారతదేశంలోని హిందువులకు మాత్రమే మేలు చేసే ఏ జీవో నైనా తీసుకొచ్చారా అని అన్నారు. భారతదేశంలోని పౌరులందరికీ ఒకే న్యాయం, ఒకే చట్టం, ఒకే విధమైన హక్కులు ఉండాలి అనేది బిజెపి సిద్ధాంతం అన్నారు.కాంగ్రెస్ ముస్లింల పార్టీ అనడానికి వక్ఫ్‌బోర్డ్ , 370 ఆర్టికల్, 35ఏ, ముస్లిం రిజర్వేషన్ ముస్లింలకు మాత్రమే లబ్ధి చేకూరే విధంగా చట్టాలను తీసుకువచ్చింది, కాంగ్రెస్ పార్టీ ముస్లింల పార్టీ అనడానికి నిదర్శనం ఇది కాదా అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హిందువుల పండుగ దసరాకు రాష్ట్రంలోని మహిళలందరికీ చీరలు ఇచ్చి ముస్లిం పండుగ రంజాన్ కు ముస్లింలకు మాత్రమే రంజాన్ తోఫా ఇచ్చి ప్రజలను విభజించింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని విమర్శించారు. గతంలో ప్రశ్నించే గొంతు రేవంత్ రెడ్డి అని పార్లమెంటుకు పంపిస్తే ఇక్కడికి వచ్చింది లేదు అభివృద్ధి నిధులు తీసుకొచ్చింది లేదు అని అన్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే 5 సంవత్సరాలు అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు అన్ని సమయాల్లో మనకు అందుబాటులో ఉండే నాయకుడు, సౌమ్యుడు, బలహీనవర్గాల ముద్దుబిడ్డ ఈటెల రాజేందర్ ని గెలిపించాలని కోరారు. 10 సంవత్సరాలల్లో మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పరంగా దూసుకుపోతుందని, ప్రపంచ దేశాల్లో 11వ స్థానం నుండి 5వ స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోడీకే దక్కుతుందని అన్నారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం, ముద్ర లోన్లు, జీరో బ్యాంక్ అకౌంట్స్, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని మతాలను అన్ని వర్గాలకు సమానహకు కల్పించిన ఘనత మన ప్రధానమంత్రి మోడీదేఅని అన్నారు. స్కాములు లేని పాలనను చూపించారని, మూడవసారి మోదీని ప్రధానమంత్రిని చేస్తే ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని మూడవ స్థానానికి తీసుకువస్తానని వాగ్దానం చేశారని అన్నారు. తెలంగాణ ప్రజలు తెలివిగలవారని, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఇంకా చైతన్య వంతులని, డబ్బు మద్యానికి లొంగరని అన్నారు. ఎవరిని గెలిపించుకోవాలో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసన్నారు. మోదీని ప్రధానిని చేసేందుకు రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలు గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉడుత సంతోష్ గుప్తా,రాజశేఖర్ గుప్తా, సందీప్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు .... పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు....

**జిహెచ్ఎంసి అధికారులు ఎలక్షన్ డ్యూటీ లో అయ్యారా... డ్రైనేజ్ పొంగి పొర్లాల్సిందేనా...? ఇంత నిర్లక్ష్యమా...?**

కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :
శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవరం నగర్ లో నారాయణ ఉన్నత పాఠశాల దగ్గర్లోనే గత కొద్ది రోజుల నుండి ఈ డ్రైనేజ్ పొంగి మురుగు నీరు బయటికి వస్తుంది. దుర్గంధపు వాసనతో చుట్టూ పక్కల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. జిహెచ్ఎంసి సిబ్బంది కి పలుమార్లు ఈ విషయమై కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూడిక తీసే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ కార్మికులని కొందరిని ఈ మురుగు పని చేయమని అడగగా మీ పని చేస్తే మాకేంటి లాభం మాకు ముడుపులు అందితేనే పనిచేస్తామని బహిరంగంగా చెబుతున్నారు అంటే ఇది ఎవరి ధైర్యం అని స్థానికులు అధికారుల మీద మండిపడుతున్నారు. అందులో ఆకస్మిక వర్షాల కారణంగా పలు చోట్ల ఈ సమస్య పునరావృతం అవుతుందని, కావున కాలనీ వాసులు దయచేసి ఈ మా డ్రైనేజీ సమస్య ను త్వరలో పరిష్కరించాలని మరి మరి కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ అధికారులు ఈ సమస్యను తీరుస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే...



## బీరు, బిర్యానీలకు అమ్ముడు పోయి పిల్లల బతుకులు తాకట్టు పెట్టొద్దు

-దేశం కోసం ధర్మం కోసం జరిగే ఎన్నికల్లో బిజెపి గెలవాలి
-రిజర్వేషన్ల రద్దు అవాస్తవం...
-దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలె..
-రాష్ట్రంలో అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కింది
-దాదాపు 60 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శృన్యం.. అవినీతి ఘనం..
-జోగిపేట మీటింగులో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి

**అందోల్, మే 09 (ప్రజాజ్యోతి)**

ఎన్నికల్లో బీరు, బిర్యానీలకు అమ్ముడు పోయి పిల్లల బతుకులు తాకట్టు పెట్టొద్దని దేశం కోసం ధర్మం కోసం జరిగే ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలవాలని



సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. గురువారం జోగిపేటలో బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బంగారు తెలంగాణ పేరు చెప్పి బిఆర్ఎస్ కుటుంబ పాలన సాగించింది. ప్రజలు అన్నీ గమనిస్తరు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా అవినీతి పాలన సాగించిన బిఆర్ఎస్ ను ప్రజలు ఇంటికి పంపినరు. అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కింది. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ఓట్లు ఎట్ల అడుగుతది అని గోదావరి ప్రశ్నించింది. కాంగ్రెస్ ప్రచారం చేస్తున్న రిజర్వేషన్ల రద్దు అవాస్తవం అని, దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెసు కు బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అంబేద్కర్ ను అవమానించినరన్నారు. కనీసం పూల దండ వేయని వారు రాజ్యాంగం గురించి, రిజర్వేషన్ల గురించి బెంగపడడం హాస్యాస్పదం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం మా పార్టీకి పవిత్ర గ్రంథం లాంటిదని మోడీ పలు మార్లు



ఉద్ఘాటించారని గుర్తుచేసారు. మోడీ ప్రభుత్వంలో కులమతాలకు అతీతంగా మహిళలకు ప్రాధాన్యత లభించిందని అన్నారు. త్రిబుల్ తలాక్ రద్దు తో ముస్లిం మహిళల హక్కులు కాపాడిన మోడి పెద్దన్నగా నిలిచాడన్నారు. 500ఏళ్ల కల రామ మందిర నిర్మాణం జరిపించిన కారణ జన్ముడు మోడీ అని కొనియాడారు. జాతీయ రహదారుల నిర్మాణంతో రవాణా వ్యవస్థ దేశమంతా మెరుగయ్యింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించిన మోడీని మరో మారు ప్రధాని చేయడం కోసం కమలం పూవుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో దనుంజయ పాటిల్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కన్వీనర్ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు శివశంకర్, వివిధ మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 22వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సినియర్ నాయకులు

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**షాద్ నగర్, మే 09(ప్రజాజ్యోతి):**

షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూనిస్, విప్పరి నరేష్, అనేమోని నరసింహులు యాదవ్, విప్పరి వెంకటేష్ యాదవ్, మహమ్మద్ అలీ పార్టీకి రాజీనామా చేసి ఈరోజు షాద్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చౌలపల్లి ప్రతాప్ రెడ్డి వారికి సాదర స్వాగతం పలికి జెండాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నడికూడ యాదగిరి యాదవ్, జడ్పీటిసి వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీశైలం, నల్లమోని శ్రీధర్, అర్జున్ లక్ష్మణ్, మంగలి సురేష్ , సాకలి మహేందర్, నర్సింహులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మాటలను నమ్మొద్దు: బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి):**
రేవంత్ రెడ్డి మాయ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేస్తారు అధికారంలోకి వచ్చారని అధికారులకు వచ్చిన తర్వాత ఐదు నెలలు గడుస్తున్న హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వలేదన్నారు. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసింది అన్నారు. బిజెపి పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి లేరన్నారు. దేశ ప్రజలంతా మరోసారి మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 400 ఎంపి స్థానాలు గెలుస్తుందని దానికి భయపడే కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందన్నారు.దేశంలో బిజెపి హవా కొనసాగుతుందన్నారు. దేశంలో ఎక్కడ వెళ్లి చూసిన ప్రతి ఒక్కరి నోట మోడీ పేరు వినిపిస్తుంది అన్నారు. చేవెళ్లలో బిజెపి పార్టీకి భారీ మెజార్టీ అందించి తనను గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత మాజీ



ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, కృష్ణమోహన్, బిజెపి సీరియల్ నాయకులు విజయం నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కాంగ్రెస్ ను గెలిపించండి: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

## కాంగ్రెస్ లో చేరిన కాసుల రాము గౌడ్

**చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి):**
దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల



ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు తథ్యం అని చేవెళ్ల మండలం కేసారం గ్రామానికి చెందిన నాయకులు పి మల్లారెడ్డి, రాజిరెడ్డి,కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాసుల రాము గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండల నాయకులు సోలిపురం బల్వంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి,మర్పల్లి కృష్ణారెడ్డి, సమక్షంలో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో చేరారు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అత్యధిక సీట్లు గెలవడం ఖాయమన్నారు.రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసారం సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్,కాసుల ప్రవీణ్ గౌడ్,బక్కని ఆంజనేయులు,కావ్యగూడెం గోపాల్ రెడ్డి,కాసుల శివరాజ్ గౌడ్,జైన భాస్కర్ రెడ్డి,భీమనపల్లి గణేష్,కాసుల శ్రీశైలం గౌడ్,భీమనపల్లి రాఘవేందర్,కలీటంల వీరయ్య,కటికం పోచయ్య,ఉషగొని సుధాకర్,కటకం శివశంకర్, వంశరాజు రాములు,ఉష గొని అనిల్,దీపక్ రెడ్డి, సుమన్,హరికృష్ణ,పృధ్వి,అంజన్ గౌడ్,దివాకర్ గౌడ్,భరత్ రెడ్డి, శివకుమార్,అశోక్,భరత్ గౌడ్,రాకేష్ గౌడ్,సాయి, మరియు కేసారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించండి

## సిపిఎం పార్టీ పిలుపు.. పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట మే 9 ప్రజా జ్యోతి**
అచ్చంపేట.పట్టణంలోనిఎస్ జి ఫంక్షన్ హాల్ ఫంక్షన్ హాల్ లో గురువారం విలేకరుల సమావేశంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టరు చిక్కుడు వంశీకృష్ణ గారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ గారులు బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి దాని మిత్రబక్షాలను ఓడించాలని ఇండియా కూటమిలో భాగస్వాములైన నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టరు మల్లు రవి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు పది సంవత్సరాల బిజెపి పాలనలో నరేంద్ర మోడీ నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచడం జరిగింది గత 50 ఏళ్లలో గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగింది ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి చెప్పకుండా కులమతాల పేరు మీద రాజకీయాలు మాట్లాడుతున్నారు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ మాటలు నీటి మీద రాతలుగా మిగిలాయి మూడోసారి అధికారంలోకి వేస్తే ఈ దేశ రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ మాట్లాడుతున్నాడు అందుకే 18వ లోక్సభ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక మోడీ పాలనకు చరమగీతం పాడి నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని గెలిపించుకుందామని అన్నారు ఈనెల 13వ తారీకు నాడు జరిగే ఎన్నికలలో బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపిద్దాం అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీని వారి అహంకారాన్ని ప్రజలు తిరస్కరించి నారు అదేవిధంగా ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని గెలిపించాలని కోరారు అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలను ఓడించాలంటూ



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండలాలు గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేస్తూ మల్లు రవిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ మల్లేష్ ఎం శంకర్ నాయక్ ఏ నిర్మల ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు చరణ్ గౌడ్ గిరి వర్ధన్ గౌడ్ నారాయణ గౌడ్ రాంప్రసాద్ గౌడ్ సుధాకర్ గౌడ్ డివైఎఫ్ఐ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు

**కొత్తూరు మే 09 (ప్రజా జ్యోతి)**
మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతూక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ లో వైస్ చైర్మన్ డోలి రవీందర్ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,మాధవి గోపాల్ గౌడ్,అనిత శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి,శ్రీను చారి,శ్రీను ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరిన సంకేపల్లి ఎంపీటీసీ మేఘన సంజీవరెడ్డి

**శంకర్ పల్లి 9 మే (ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామా ఎంపీటీసీ మేఘన సంజీవరెడ్డి తన అనుచరులతో కలిసి శంకర్పల్లి బిజెపి ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంకేపల్లి



గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వార్డ్, మెంబర్ వార్డు సభ్యులు గ్రామ–స్తులు బిజెపిలోకి చేరికలు వారిని చేవెళ్ల పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి కాండువా కప్పి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాజీ అభివృద్ధి కే ఎస్ రత్నం ఆహ్వానించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ... దళితులలో వర్గీకరణ చేయడానికి మోడీ ముందు వచ్చారు. ఎస్సీ వర్గంలోని అనేక ఉప కులాలు లబ్ది పొందుతాయి. మరొకసారి మోడీ పీఎం అవుతారు, విశ్వేశ్వరరెడ్డి 3 లక్షల మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబెడ్కర్ ని అవమానించారని, ఆయనకు భారతరత్న ఇచ్చింది బీజేపీ ప్రభుత్వమన్నారు. ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్లకు బైబిల్, హిందువులకు భగవద్గీత ఎలాగో రాజకీయానికి రాజ్యాంగం అలాంటిది. అంబెడ్కర్ ఎక్కడెక్కడ అయితే గడిపారో అలాంటి ఐదు స్థలాలను పాంచ్ దామని చేస్తామన్నారు. లోక్ సభలో ఆయన ప్రతిమ ఏర్పాటు చేసింది పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. మతపరంగా భారతదేశాన్ని విడదీ–యబోమని, కానీ వెనుకబడిన వారు ముస్లింలు అయినా ఇంకెవరైనా వారికి రిజర్వేషన్లు ఇచ్చి ఆదుకుంటామన్నారు. నాలుగు ఎంపీ ఎస్సీ రిజర్వేషన్ ఉన్నాయని, కాంగ్రెస్ వాటిలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఓబీసీ రిజర్వేషన్ వల్ల దాంట్లో ఉన్న ఎన్నో ఉపకులాలకు లాభం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలోని బిజిపి పార్టీ సీనియర్ నాయకులు యువ మోర్చ నాయకులు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, కృష్ణారెడ్డి, పరమేష్, వెంకటేష్, రవీందర్,నర్సింలు, శశివర్ధన్ రెడ్డి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపొందడం ఖాయం భారీ మెజారిటే మా లక్ష్యం :: మన్మరి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**షాబాద్ ప్రజా జ్యోతి(09.05.2024).**
ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించిన మన్మరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా మన్మరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ బండా వెంకట్ రెడ్డి,పుల్లన్న గారి విజయ్ కుమార్ రెడ్డి,



మాజీ సర్పంచ్ సత్యనారాయణ, అడ్వకేట్ నర్సింలు, బేగరి అంజయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలు లబ్ది పొందారు కాంగ్రెస్ పరిపాలనలోనే సుఖ సంతోషాలతో జివించారని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఒరిగిందేమీ లేదన్నారు ప్రజలను మోసం చేసి మాయమాటలు చెప్పి సంక్షేమ పథకాలు అంటూ పేర్లు చెప్పి వేలకోట్ల భూకంభకోణాలు చేశాయి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను ఇవ్వడం జరిగింది, భూమిలేని వారికి భూమిని ఇవ్వడం జరిగింది చిన్న సన్నకారు రైతులకు వడ్డీ లేని రుణాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది అని అన్నారు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీనాల అమలు చేసి బీద మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చి ఎలాంటి కష్టం లేకుండా సుఖమయమైన పాలనను అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మన్మరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత

**రెంజల్ ప్రజా జ్యోతి మే 09 :** రాత్రి సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక టిప్పర్ను పట్టుకున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఎస్సై కథనం మేరకు రెంజల్ మండలంలోని కునేపల్లి- కల్లాపూర్ శివారులో రాత్రి సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో వెళ్లి పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న టిప్పర్ వివరాలు తెలుసుకోగా మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన రహుక్ తెలియగా అట్టి వాహనాన్ని సీజ్ చేసి పోసిషన్ తరలించినట్లు ఎస్సై తెలిపారు. రెవెన్యూ అధికారి తాసిల్దార్ కు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



**మల్కాజిగిరి, మే 9, (ప్రజాజ్యోతి):** అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేక ల సునీత రాముయాదవ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆమె, బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ గౌతంనగర్ డివిజన్ పరిధి లోని ఐఎన్ నగర్, ఉత్తం నగర్ నుంచి ఏకలవ్య న గర్ లలో ఇంటింటి ప్రచార యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాల ను పంపిణీ చేసి బీఆర్ ఎస్ ను గెలిపించాలని కోరా రు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో లెక్క లేనన్ని హామీ లు ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలకు కొర్రీలు విధించి, అర్హులైన పేదలకు మొండి చెయ్యి చూపిందని, దీంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థు లను భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారని జోస్యం చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ ఎస్ కు శ్రీ రామ రక్ష అన్నారు. ఈ నెల 13 వ తేదీన జరగ బోయే మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం ఎన్నికల్లో 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆమె ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కమలం గుర్తుకి ఓటు..

# మల్కాజిగిరి అభివృద్ధికి చోటు : శ్రీనివాస్ ముదిరాజ్



**మల్కాజిగిరి, మే 9, (ప్రజా జ్యోతి):** కమలం గుర్తుకి ఓటు వేస్తే, మల్కాజిగిరి అభివృద్ధికి చోటు కల్పించినట్లేనని బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉ పాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన బీజేపీ మల్కా జిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని కోరుతూ గౌతం నగర్ డివిజన్ పరిధిలోని ఏకలవ్య నగర్ లో ఎన్ని కల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాలను, ఓటర్ స్లిప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపి మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకు లు నరహరి ,తేజ లక్ష్మణ్, గణేష్ యాదవ్, మంజు ల, స్వర్ణలత, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్' గెలుపు కోసం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రచారం



**మల్కాజిగిరి, మే 9, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో కార్పొరే టర్ వై. ప్రేమ్ కుమార్ ఇంటింటి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. డివిజ న్ పరిధిలోని దుర్గా నగర్, దొడ్లబస్తి, ప్రశాంత్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్ర శేఖర్, సీఎల్ యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, నయూమ్ ఖాన్, సత్య మూర్తి, బి కే శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, జలంధర్ రెడ్డి, వెంకు, బ్రమ్మచారి, బ్రమ్మయ్య, గద్వాల్ జ్యోతి, పద్మ తది తరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలు అమలు ఘనత 'కాంగ్రెస్' దే : పిట్టల బ్రదర్స్



**మౌలాలి, మే 9 (ప్రజా జ్యోతి) :** వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత 'కాంగ్రెస్ ప్రభుత్వా నిదేనని ఆ పార్టీ సీని యర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, నాగరాజు లు అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు ఆదే శాల మేరకు గురువారం వారు వినాయక్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ నెల 13వ తేదీన జరగ బోయే ఎన్నికల్లో 'చేతి గుర్తు'కు ఓటు వేసి కాంగ్రె స్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని వారు కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నా యకులు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమా నికి పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ హామీ పథకా లను దశల వారీగా అమ లు చేస్తున్నారని తెలిపా రు. వీటిపై ప్రతిపక్షాలు ఎంత దుష్ప్రచారం చేసి నా, ప్రజలు పట్టించుకో బోరన్నారు. ఎన్నికల తరువాత అందరికి ఆరు గ్యారెంటీల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వంఅమలు చేసి తీరుతుందన్నారు. 'కాంగ్రెస్' ప్రభు త్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని,ఇది గమనించి ప్రతి ఒక్కరూ పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు ధరణి కుమార్ తో పాటు డివి జన్ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# గులాబీ జెండా శ్రీ రామరక్ష: కేటీఆర్

## – కార్యకర్తలు కష్టపడితే మల్కాజిగిరిలో 'బీఆర్ఎస్' దే విజయం



**మౌలాలి, మే 9, (ప్రజాజ్యోతి):** తెలంగాణ లో గులాబీ జెండా శ్రీ రామరక్ష అని, ఈ మూడు రోజులు నాయకులు, కార్యకర్తలు బాగా కష్టపడితే మల్కాజిగిరి లో 'బీఆర్ఎస్' పార్టీదే ఘన విజయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా మౌలాలిలో మైనారిటీ లతో నిర్వహిం చిన సమావేశానికి హాజరై న 'కేటీఆర్'ను, మల్కాజి గిరి పార్లమెంట్ నియోజ కవర్గం ఎన్నికల ఇన్ ఛార్జ్ నందికంటి శ్రీధర్ సహా యంతో మౌలాలి డివిజన్ సీనియర్ నేత వంశీ ముది రాజ్ మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడు తూ..రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చుకోని రావాలని సూచిం చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కొద్ది రోజు లు రేయింబవళ్లు కష్ట పడి తే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 'రాగిడి' అత్యధిక మెజార్టీ తో విజయం సాధి స్తార న్నారు.ఎన్నికలు దగ్గర పడుతుండంతో ఉన్న ఈ కొద్ది రోజులు డివిజన్ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు చురు కుగా పని చేసి, గెలిపించు కుని వచ్చే నాయకులను పార్టీ అధిష్టానం తప్పకుం డా గుర్తించి, వారికి తగిన సమయంలో సముచిత ప్రాధాన్యత ఇస్తుందని కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా వంశీ ముది రాజ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

# 'ఈటల రాజేందర్'ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## – బీజేపీ రాష్ట్ర నాయకుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్ పిలుపు



**మౌలాలి, మే 9, (ప్రజా జ్యోతి):** త్వరలో జరగ నున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు 'కమలం పువ్వు' గుర్తు కు ఓటు వేసి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్ కోరారు. గురువారం సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ఆధ్వ ర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్, మారుతి నగర్, శ్రామిక నగర్ కాలనీలలో నిర్వ హించిన ఇంటింటి ఎన్ని కల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్య దర్శి సందిళ్ళ రమేష్ గౌడ్, మేకల మోహన్ యాదవ్ లతో కలిసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను గెలిపించి ప్రధాని నరేంద్ర మోదీ కి మద్దతుగా ఢిల్లీకి పంపా ల్సిన బాధ్యత మల్కాజి గిరి నియోజక వర్గంలోని ప్రజలందరిపై ఉ ందన్నా రు. సేవకుడే పాలకుడైతే పరిపాలన సవ్యంగా ఉంటుందని తెలిపారు. 'ఈటల' ను గెలిపించు కుంటే మల్కాజిగిరి సమగ్రాభివృద్ధికి కావలసిన నిధులను 'నరేంద్ర మోదీ' సహాయం తో తీసుకుని వస్తారని చెప్పారు. అపార పరిపా లన జ్ఞానం ఉన్న ఈటెల రాజేందర్ గెలుపుకు ప్రజ లందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రగతినగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు మద్దో జు పాండు రంగాచారి, నాయకులు కిరణ్, శ్రీనివాస్, రాహుల్, వేణు, మహేష్ యాదవ్, రాజు, సురేష్, మధు, మేకల దీప్తి, ప్రవళిక, అర్చన, గణేష్ యాదవ్, నిఖిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'కేటీఆర్'ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు, నాయకులు



మల్కాజిగిరి, మే 9, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్ద తుగా గురువారంఅల్వాల్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి హాజరైన బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ను కార్పొరేటర్లు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు కేటీఆర్ ను కలిశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు విషయమై 'కేటీఆర్' వారికి దిశా నిర్దేశం చేశారు. కేటీఆర్ ను కలిసిన వారిలో గౌతంనగర్, నేరేడ్ మెట్, వెంకటాపురం డివిజన్ ల కార్పొరేటర్లు మేకల సునీత రాముయాదవ్, కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి,సబితా అనిల్ కిశోర్ గౌడ్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరుశురామరెడ్డి, రావుల అంజయ్య,అనిల్ కిశోర్ గౌడ్, మేకల రాము యాదవ్,ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం



యాలాల్ మే 9 ప్రజా జ్యోతి చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నామని మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బెన్నూరు గ్రామంలో ఎంపీటీసీ లక్ష్మప్ప, మండల ప్రచార కార్యదర్శి శరణు భూపాల్ లతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు మాడల్ ఈవీఎంలను ఏ విధంగా ఉపయోగించాలో బీఆర్ఎస్ బలపరిచిన మొదటి ప్రాధాన్యత ఓటును మొదటి మీట నొక్కి ఏ విధంగా వేయాలో తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో తన సత్తా చాటుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామా అని ఇప్పుడు ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులు పార్లమెంట్ ఎన్నికల్లో చేయవద్దని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారన్నారు. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ తన పట్టును మరింత పెంచుకుందన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఎంతో నిబద్ధతతో ముందుకు కదలడం ఆనందంగా ఉందన్నారు. బెన్నూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి అధిక మెజార్టీ అందిస్తామన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ సొంతం

### – హస్తం ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు



యాలాల్ మే 9 ప్రజా జ్యోతి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో హస్తం ప్రపంచాన్ని ఎవరు ఆపలేరని మాజీ సర్పంచ్ భీమయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం అగ్గనూరు గ్రామంలో మాజీ సర్పంచ్ భీమప్ప, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ లతో కలిసి ఉపాధి హామీ కూలీలకు పండ్లను, చల్లని నీటిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఎన్నికల్లో హస్తము ఏ విధంగా ప్రభంజనం సృష్టించిందో అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా హస్తం విజయకేతనం ఎగర వేయబోతుందన్నారు. రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ప్రచారాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు భీమయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఉప్పరి వెంకటయ్య,, పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, గాండ్ల వీరేశం, మంగళి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల పార్లమెంటు ప్రజల

## బిజెపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు

### – కొండా విశ్వజిత్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, మే09(ప్రజా జ్యోతి): ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి చేవెళ్ల ప్రజల సంపూర్ణ ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్ రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్లో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరఫున విశ్వజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ఎక్కడ చూసినా బిజెపి ప్రభంజనం కనిపిస్తోందని అన్నారు. చేవెళ్ల ప్రజలు అంతా భారతీయ జనతా పార్టీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు రెండు లక్షల ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించబోతున్నారని విశ్వజిత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మచ్చ లేని నాయకుడైన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంత సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని అలాంటి నాయకుడైతేనే ప్రజల కష్టాలన్నీ తీరుస్తాడని విశ్వజిత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు చేవెళ్లలో ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ప్రచారంలో విశ్వజిత్ రెడ్డి వెంట బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపికి మద్దతు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



బంట్వారం మే 9 (ప్రజా జ్యోతి) వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో కోట్ పల్లి మండల కేంద్రంలో ఎన్నెపల్లి గ్రామానికి చెందిన బంట్వారం పిఏసిఎస్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, వార్డ్ మెంబర్ మాన్యయ్య, సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు నర్సింలు, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మోనాచారి, యాదగిరి వారి అనుచరులు 30 మంది టిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపిలో చేరారు చేవెళ్ల లో బి జె పి జెండా ఆగిరిపల్లి చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి బి జె పి కి మాత్రమే సధ్యం గత 10 శవంత్సాలు బి ఆర్ ఎస్ చేసింది ఎం లేదు బి ఆర్ ఎస్ లో గెలిచిన జి .రంజిత్ రెడ్డి చెప్పింది ఒక్కటి చేసింది ఒక్కటి లోక్ సభ యనికల సంయంలో అదే కాంగ్రెస్ పార్టీ ఓడాలని వికారాబాద్ నియోజక వర్గానికి ఎంచార్జ్ గా ఒండి పని చేయటం జరగిందే బి ఆర్ ఎస్ అధి కారం లో లేధని బి ఆర్ ఎస్ కి రాజీనామా చేసి వ్యతిరేకం చేసిన వంటింటి కాంగ్రెస్ తీర్ పోచుకున్నారు మళ్ళీ కాంగ్రెస్ పార్లమెంట్ లో ఒడిపోవ్వాదం కాయం అని తెలుస్కోన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అందరు బి జె పి వైపు మొగచూపడం జరగుతోంది బంట్వారం మండలం లోని గ్రామ పంచాయతీ లో బి జె పి కి యోత్ గని వృద్దులు ఏమి ఆశ కొండ నరేంద్ర మోడీ చేసినన అభివృద్దుల గోరించి రామమందిరం నిర్మాణం చెప్పడం కానీ నా వంతు సాయం తీసుకోని మందిరం పూర్తి అయ్యక కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రతి ఇంటి కి అక్షింతలు ప్రసాదం అందిచడం చాల ఆనందాన్ని ఇచ్చిందు.

## పోలింగ్ స్టేషన్లలో ఏ ఇబ్బందులు రానివ్వొద్దు

### – అన్ని బాధ్యత నోడల్ అధికారులదే
### – ఒక్కో పోలింగ్ కేంద్రానికి రూ 5వేల నిధులు విడుదల
### – సెక్టార్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలి
### – జిల్లా మానిటరింగ్ సభ్యులు, జెడ్పి, సిఈఓ సుధీర్




తాండూర్ మే 9 ప్రజా జ్యోతి :- వికారాబాద్లో జరుగనున్న లోక్ సభ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన అన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా మోనిటరింగ్ అధికారి ఎన్నికల అధికారి జెడ్పీ సీఈవో సుధీర్ సూచించారు. గురువారం రోజు తాండూర్ అసెంబ్లీ పరిధిలో గల పార్లమెంటు ఎన్నికల సెక్టార్ అధికారులు, మండల ఎంపీసీ సభ్యులు, ఎంపీడీఓ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో ప్రతి అధికారి పారదర్శకతతో పనిచేసి, ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు కావలసిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని సూచించారు. ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో అందరికీ నీటి సదుపాయంతో పాటు నీడను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ కిషన్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, వివిధ మండలాల ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### ముదిరాజ్ ముద్దు బిడ్డ,

## బహుజనవాది, అన్ని కులాల అభివృద్ధి కై పాటుపడే వ్యక్తి కాసాని

### – మంత్రి సబిత ఇంద్రా రెడ్డి – పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




పరిగి, మే 09 : (ప్రజా జ్యోతి) పరిగి నియోజకవర్గంలోని గండీడ్, మహమ్మదాబాద్ మండలాలలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ స్వామి గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి తెలంగాణ రైతులకు, ప్రజలకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తిప్పి కొట్టాలని వారు అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఓటు వేసి పరిగి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీని బహుమతిగా ఇద్దామని వారు అన్నారు. ఈ కార్యకర్తల సమావేశానికి గండీడ్ మహమ్మదాబాద్ మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు మండే ఎండను సైతం లెక్కచేయకుండా భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మొబైల్ ట్రేసింగ్‌తో మంచి ఫలితాలు

## - పట్టణ ఎస్సై కాశీనాథ్




**తాండూర్ మే 9 ప్రజా జ్యోతి:-** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ ట్రేసింగ్ విధానంతో మంచి ఫలితాలు వస్తున్నాయని తాండూరు పట్టణ ఎస్ఐ కాశీనాథ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి 6న తాండూర్ బస్సు స్టాండ్ వద్ద అంజాద ఉదయం 11 గంటల సమయంలో వెంకటేష్ అనే వ్యక్తి తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు తాండూర్ పట్టణ పోలీసు స్టేషన్ లో పూర్తి వివరాలను తెలియపరస్తూ రాతపూర్వకమైన ఫిర్యాదు చెయ్యగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన సిఈఐఆర్ విధానం ద్వారా ట్రెసింగ్ చేసి మొబైల్ ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. తదుపరి ఫిర్యాదుదారుడైన వెంకటేష్ అనే వ్యక్తికి అప్పగించామని పట్టణ ఎస్ఐ కాశీనాథ్ వెల్లడించారు. దీంతో మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 13న పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే09:** ఈ నెల 13న పోలింగ్ జరగనుండటం తో జిల్లా లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,కార్పొరేషన్ సంస్థలకు, పరిశ్రమాలకు,ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవును ప్రకటించిందనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. నెగోషి యబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ 1881 కింద ఈ మేరకు సెలవు ప్రకటిస్తూ మార్చి 19న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్త ర్వులు జారీ చేశారు. అలాగే తెలంగాణ ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-1974 కింద ఫ్యాక్ట రీలు,షాపులు, ఇండస్ట్రియల్ అండర్టేకింగ్స్, ఎస్టాబ్లిష్మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటి స్తూ మార్చి 22న రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి రాణికుముదిని ఉత్తర్వులు జారీ చేశారు.ప్రైవేటు సంస్థలు తమ ఉద్యోగుల కు సెలవు ఇవ్వని పక్షంలో కార్మిక, ఎన్నికల చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.

# హిందూ ధర్మాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే ఖబర్దార్

## - భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్



**కోడంగల్ మే 9 ప్రజా జ్యోతి న్యూస్ ::** టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో పాలమూరు జిల్లా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి హిందూ ధర్మాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని హిందూ ధర్మాన్ని కించపరుస్తే ఖబర్దార్ అని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్ హెచ్చరించారు . పార్టీలపరంగా విమర్శలు చేసుకోవచ్చు గానీ హిందువుగా పుట్టి హిందూ ధర్మాన్ని కించపరిచే విధంగా అక్షింతలు కలపడం దేవుడిని మొక్కడం ఓట్లు వేయడం అని మాట్లాడడం మాట్లాడడం తగదని హితావు ఫలితాలు ఎన్నికల్లో భాగంగా ఏ పార్టీ అయినా సరే మరొక పార్టీపై అభివృద్ధి గురించి విమర్శలు చేయడం ఫలానా అభివృద్ధి చేస్తాం అని చెప్పడం ఇలా విమర్శ చేసుకోవాలి తప్ప హిందూ ధర్మాన్ని కించపరిచే విధంగా హిందూ ధర్మాన్ని రాజకీయం చేయడం తగదని హితవు పలికారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏటి ఆనంద్ ముదిరాజ్

## - ఆనంద్ ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 09 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సమక్షంలో తెలంగాణ ముదిరాజ్ మహా సభ సభ్యులు, వనపర్తి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి సభ్యులు ఏటి ఆనంద్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆనంద్ ముదిరాజ్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తూ రైతుల పక్షపాతి ప్రభుత్వం పనిచేస్తున్నందున అభివృద్ధిలో భాగంగానే రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు. 13న జరగబోయే మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పని చేస్తామని తెలిపారు.

# 4 వ వార్డులో జోరుగా కారు ప్రచారం



**పరిగి, మే 09 : (ప్రజా జ్యోతి)** నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికలలో సరైన బుద్ధి చెప్పాలని, అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు ఓటు వేసి గెలిపించాలని, పరిగి మున్సిపల్ పరిధిలో ని 14 వార్డులో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశానుసారం గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, మీర్ తాహేర్ అలీ, వారాల రవి, టి. వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల మధ్య పార్లమెంట్ ఎన్నికలు: ఎస్సై సురేష్ గౌడ్





**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 09 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ ఇందులో భాగంగా ఐ టి బి పి బలగాలతో మల్దకల్ మండల కేంద్రంలో గురువారం పుర వీధులగుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు స్థానిక ఎస్సై తెలిపారు.

# 24వ వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే09(ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని 24వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు నగర్ లో ప్రతి ఇంటికి వెళ్లిన ఆయన తప్పకుండా కారు గుర్తుకు ఓటేసి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గడిచిన ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వంచించిందని,రూ.500 సిలిండర్ ఇవ్వలేదని,ఉచిత కరెంటు ఇవ్వలేదని గుర్తు చేశారు.సౌభాగ్య లక్ష్మి ప్రతి మహిళకు 2500 ఇవ్వలేదని,చదువుకున్న పిల్లలకు స్కూటీలు ఇవ్వలేదని విమర్శించారు.24 గంటల కరెంటు లేదు,తాగడానికి మంచి నీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థత కాంగ్రెస్ ని ఓడించి..కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు తోట బాల్రాజ్,వెంకటయ్య గౌడ్, రాజశేఖర్, బాలయ్య, రామకృష్ణ, రఘునాయుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు పెద్దపీట వేసింది బిఆర్ఎస్ పార్టీ

**చిన్నకోడూర్ ,మే 9 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ మాదిగలకు పెద్దపీట వేసింది దళిత బంధు,అని మెంబర్ మాజీ వార్డ్ మెంబర్ కట్కూరి శ్రీనివాస్, అన్నారు. అయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణలో దళితులకు మూడు స్థానాలు రిజర్వుడు చెయ్యక కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వకుండా వంచిందని ఆరోపించారు. ఈనెల 13న కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం చెప్తామన్నారు. మెదక్ నుంచి బరిలో ఉన్న వెంకట్రామిరెడ్డిని దళితులందరూ పూర్తిస్థాయిలో మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్, కర్రె పోచయ్య ,నల్వన నర్సింలు, కర్రే శిల్ప రాజ్, ఏసురత్నం, రాజు, భాను,శంకర్,లింగం పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిక



చేర్యాల (ప్రజాజ్యోతి): చేర్యాల మండలం వీరన్నపేట మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి, ఉపసర్పంచ్ గొండ్ల వెంకటేశం టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొండాపురం మధు మైనార్టీ అధ్యక్షులు కలీం పాషా యూత్ అధ్యక్షులు ఎల్సాని సంతోష్ కుమార్ తదితరులు డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగే శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు మంజ మల్లేశం కొమ్ము కిషన్ సెల్ మండల అధ్యక్షులు సుర్వ శ్రీకాంత్ శంకరయ్య గూడబు నరసయ్య గణేష్ పొన్నవైన గణేష్ యూత్ అధ్యక్షుడు పెద్దింటి రాకేష్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాజపాను ఇంటికి సాగనంపాలి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : గత ఎన్నికల్లో దేశ ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన నరేంద్రమోడీని మతోన్మాద ముసుగులో దేశాన్ని పరిపాలిస్తున్న భాజపా ను ఇంటికి సాగనంపాలని హిందూ మస్దూర్ సభ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇదారి మల్లేశం అన్నారు. మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం పార్టీ శ్రేణుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకు భాజపా నాయకులు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. మేధావులను నిర్బంధించి జైళ్లల్లో పెడుతున్నారని అన్నారు. మోడీ పాలనలో నిత్యావసర ధరలు పెరిగాయి, అభివృద్ధి పనులు చెయ్యని భాజపా కి ఎందుకు ఓటు వెయ్యాలి అని ప్రశ్నించారు. మరో మారు మోడీ అధికారంలోకి వస్తే మనువాదన్ని, ఆర్ ఎస్ ఎస్ జెండాలను అమలు చేస్తారు అని ధ్వజమెత్తారు. ఎంపీ బండి సంజయ్ నిధులు 25 కోట్ల రూపాయలు మంజురైతే 5కోట్ల రూపాయల పనులు మాత్రమే చేశారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు , రాష్ట్ర కార్యదర్శి ఇదారి లక్ష్మణ్, జిల్లా నాయకులు రాకేష్, రాజు, అర్జున్ సింగ్, సుదర్శన్, మనోహర్ సింగ్, ఆనంద్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



చేర్యాల (ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం చేర్యాల పట్టణంలోని ఒకటో వార్డులో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించినట్లుగానే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీకాంత్, ఒగ్గు మల్లేశం ,బుడిగె రమేష్, బుడిగె వెంకటేష్, మిట్టపల్లి నర్సిరెడ్డి, తాడెం వెంకటస్వామి ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అభ్యర్థి చామల
## కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం




కొమురవెల్లి మే 09, (ప్రజాజ్యోతి) జనగామ డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కొమురవెల్లి మండల కేంద్రంలో 11 బూత్ లో ఇంటిట ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు నెలల లోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మరియు 200 యూనిట్ల ఉచిత కరెంట్,అలాగే 500 కె గ్యాస్ సిలిండర్,ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల వరకు పెంపు చేయడం జరిగింది అని ఓటర్లకు వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా హస్తం గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని 11 బూత్ లో ప్రచారం చేయడం జరిగింది.

## గులాబీ అధినేతపై గులాబీలు కురిపిస్తున్న ఎర్రవల్లి గ్రామస్తులు




మర్కూక్ మే 09(ప్రజాజ్యోతి ) కరీంనగర్ బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కు మద్దతుగా రోడ్ షో కు బయలుదేరిన గులాబీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి తన వ్యవసాయ క్షేత్రం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి మీదుగా కరీంనగర్ రోడ్ షో కు బయలుదేరారు. ఎర్రవల్లి గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నేతల ఆధ్వర్యంలో గ్రామ మహిళలు మంగళ హారతులు ఇస్తూ ఘనంగా స్వాగతం పలికారు.గుమ్మడికాయలతో దిష్టి తీసి గులాబీ అధినేతను ఘనంగా సాగనంపారు. కార్యక్రమం అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథమైన బస్సులో కరీంనగర్ కు బయలుదేరారు. కరీంనగర్ రోడ్ షో మీటింగ్లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. భారీ మెజారిటీతో బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రజలను కోరారు.

# దుద్దెడలో కేసీఆర్‌కు ఘన స్వాగతం





ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : గులాబీ దళపతి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కొండపాక మండలం దుద్దెడ రాజీవ్ రహదారి పై బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కరీంనగర్ కు వెళ్తున్న ఆయన ఎన్నికల ప్రచార రథానికి దుద్దెడలో బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎదురెళ్లి పూల వర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆయనకు స్వాగతం పలికేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావడంతో రాజీవ్ రహదారి గులాబీమయంగా మారింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర నాయకులు అనంతుల ప్రశాంత్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, నాయకులు మాజీ ఎంపీపీ రాధా కిషన్ రెడ్డి, చిలుముల రామ్మోహన్, గుండెల్లి ఆంజనేయులు, దొమ్మాట కనక రాజు, మిద్దె శంబయ్య, దోమల ఎల్లం యాదవ్, అంజి, ఏమల్ల రాజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పిల్లి నాగరాజు, శేఖర్, రాముల యాదగిరి, జిల్ల రాజు, మంద శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజిరెడ్డి, చింతల శ్రీనివాస్ , ముస్త్యాల కనకయ్య, చిట్యాల నర్సింలు, జైపాల్, దుర్గా ప్రసాద్, చిక్కుడు బాను, రఫీ, శ్రీశైలం యాదవ్, ముడికె నరేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కాంగ్రెస్‌లో బగ్గుమన్న వర్గ విభేదాలు

– మీసం నాగరాజు, చక్రధర్ గౌడ్ వర్గీయుల మధ్య తోపులాట, మాటల యుద్ధం

– పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం



సిద్దిపేట(చిన్నకోడూరు) (ప్రజాజ్యోతి :సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మళ్ళీ బట్టబయలైంది. మరోసారి కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు బగ్గుమన్నాయి. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గోనెపల్లి గ్రామంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ వర్గీయుల మధ్య తోపులాట, కార్యకర్తలు ఒకరినొకరు బూతులు తిట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు వర్గీయులు బుధవారం రాత్రి చిన్నకోడూరు మండలంలోని ఓబులాపూర్,కస్తూరిపల్లి గ్రామాల్లో ప్రచారం ముగించుకొని గోనెపల్లి గ్రామానికి వచ్చేసరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ వర్గీయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తమకు సమాచారం ఇవ్వకుండా ఎలా వచ్చి ప్రచారం చేస్తారని చక్రధర్ గౌడ్ ను ప్రశ్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ, తోపులాట ప్రారంభమైంది. మాట మాట పెరిగి తీవ్ర విమర్శలు చేసుకున్నారు.దీంతో సమాచారం అందుకున్న చిన్నకోడూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గీయులను సముదాయించారు.

## గాడ్ విజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్లు సమావేశం



**రాయపోల్ /గజ్వేల్: మే9 (ప్రజా జ్యోతి)** గజ్వేల్ నియోజకవర్గం పాస్టర్స్ సమావేశం ప్రజ్ఞాపూర్ లో నిర్వహించడం జరిగింది. ఇందులో గజ్వేల్, జగదేవపూర్, ములుగు మండలాల పరిధిలోని పాస్టర్లు పాల్గొన్నారు. "గాడ్ విజన్ అసోసియేషన్" అధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇందులో గాడ్ విజన్ గౌరవ అధ్యక్షులు నెలమల్లీ సికిందర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతు తెలుపాలని రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గాడ్ విజన్ అసోసియేషన్ అధ్వర్యంలో నియోజకవర్గం అంతటా సమావేశంలు ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా పాస్టర్లు అందరికీ బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉ ఒడాలని, ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ సమావశంలో పాస్టర్ గాడ్ విజన్ ప్రతినిధి శ్రీ సాగర్, పాస్టర్ అబ్రాహాము, స్థానిక పాస్టర్లు ఇజ్రాయెల్ , క్రిస్తుదాసు, జాన్, మార్కు, సమేల్, శ్రీరాజ్ పాల్, విక్టర్, జయరాజ్, ఫిలిప్, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చిన్నకోడూర్,మే9(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మండల పరిధి రామునిపట్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు పోతరాజు రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు వాసరి అజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, దినేష్, కుమార్ ,సంపత్,మల్లయ్య, బోల్లం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రామిరెడ్డి విజయం తథ్యం

**జగదేవపూర్, మే9( ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని మునిగడప బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం సుధాకర్ పేర్కొన్నారు. గురువారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని తెలిపారు .అలాగే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేశారని పేర్కొన్నారు. అబద్దాల ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ నెల 13న జరిగే లోకసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, నాయకులు జితేందర్ రెడ్డి, శ్రీహరి గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ గుర్రం శ్రీనివాస్, లావణ్య మల్లేశం తలారి శివలింగం పాల్గొన్నారు.

# పనిమంతునికే పట్టం కట్టాలి

– మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుటమే 09 (ప్రజా జ్యోతి)బీ** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ డోఖా చేశాయని, ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు..ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకట్రావుపేట లో ఉపాధి హామీ పనుల వద్ద మజ్జిగ పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ వొచ్చిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమం జరిగిందన్నారు.గండు కరువులో కూడవెల్లి వాగులోకి గోదావరి జలాలు పారించిన కేసీఆర్ కు అండగా నిలవాలన్నారు.. . కలెక్టర్ గా విశేష పరిపాలన అనుభవం ఉన్న వెంకట్రామరెడ్డి తో ఎంతో మేలు జరుగుతుందన్నారు..విద్యావంతుడుగా, జిల్లా కలెక్టర్ గా పెరు గాంచిన మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి కి భారీ మెజారిటీ అందించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, బూత్ అధ్యక్షులు డబ్బికారి పెంటోజి, పిట్ల వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు ఎంగలి రాజు, నాయకులు బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, పాత్కుల బాలేష్, పిట్ల వెంకటేష్, తుప్పతి లింగం, కనకయ్య, అశోక్, జహంగీర్, గణేష్,నాగయ్య, రాములు,లక్ష్మణ్ రాంబాబు, బాలరాజు, రమేష్ శేఖర్ , ఆంజనేయులు, చింటూ మధు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక



**జగదేవపూర్, మే 9(ప్రజాజ్యోతి):** బిఎస్పి జగదేవపూర్ మండల అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో బీఎస్పీ కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతుందని చెప్పారు. తొమ్మిదేళ్ల పరిపాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువస్తే ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలతో మోసం చేశారని ఆరోపించారు. తిమ్మాపూర్, అనంతసాగర్, జగదేవపూర్ ,మునిగడప గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, ఎంపీటీసీలు కవిత, కిరణ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలి

– టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణంలోని 21వ వార్డులో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు . టిపిసిసి సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మందపాడు, బాల్రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శామ్యూల్, ఫయాజ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెళ్లిరోజు వేడుకలు



**తొగుట మే 09 (ప్రజా జ్యోతి ):**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి 25 వ సంవత్సరా పెళ్లి రోజు సందర్భంగా దుబ్బాక లోని క్యాంప్ ఆఫీస్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన తోగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్క%శీ% స్వామి,ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి,చెరుకు విజయ్ రెడ్డి తదితరులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దంపతులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని,ప్రజా సేవలో వారు మరింత ముందుకు వెళ్లాలని ఆకాక్షించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

### చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి
# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

– ఏవిబి పురంలో ఇంటింటి పాదయాత్రలో మనీషా రెడ్డి

**కూకట్‌పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కూతురు మనిషా రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్,ప్రచారంలో భాగంగా కూకట్ని పల్లి యోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్,ఏవిబి పురంలో మల్కాజ్గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా ఆమె కూతురు మనీషా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు తోపాటు ఇంటింటి ప్రచారంలో పాల్గొని పట్నం సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల దేశాల్, మోలుగు భీంరావు, మేకల రమేష్, సంజీవరావు, ఆర్ వాసు, కిరణ్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

– మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ, మే 09(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండల పరిధిలోని పుట్టోనిగూడా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు, కేశంపేట్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో లేగ దూడ మృతి

– కొత్తూరు తండాలో ఘటన





**కొత్తూరు మే 09 (ప్రజా జ్యోతి)** కుక్కల దాడిలో లేగ దూడ మృతి చెందిన ఘటన మున్సిపాలిటీలో చోటు చేసుకుంది.అంజి తెలిపిన ప్రకారం..కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండాకి చెందిన అంజి నాయక్ బుధవారం సాయంత్రం తన పొలంలో ఆవు,దూడను కట్టేసి ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా దూడ మృతదేహం కనిపించింది. బుధవారం అర్ధరాత్రి సమయంలో కుక్కలు దాడి చేయడంతో లేగ దూడ చనిపోయిందని తెలిపారు.

## మహిళల సాధికారత కేవలం మోడితోనే సాధ్యం: సంగీత రెడ్డి



**శేరిలింగంపల్లి,మే09(ప్రజాజ్యోతి):** మహిళలు సాధికారతకు కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ అన్నారు.సమాజంలో సగభాగమైన మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మోడీ కృషి అభినందనీయం అని తెలిపారు.గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ ఏర్పాటు చేసిన నారీ శక్తి సమావేశానికి శ్రీనివాసన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా చేవెళ్ల బీజేపీ పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత రెడ్డి మాట్లాడుతూ మహిళ అభ్యున్నతి కోసం ముద్రా రుణాలు ఇవ్వడంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. మహిళలు అభ్యున్నతి కేంద్రం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శిల్పా రెడ్డి, తెలంగాణా మహిళా మోర్చా అధ్యక్షురాలుబీ చేవెళ్ల బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసిన ఘనత కెసిఆర్ దే

– బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను ఏలాంటి భేదభావం లేకుండా సమానంగా చూసుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఓల్డ్ బోయిన్ పల్లిలో ముస్లిం మైనారిటీల సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపి అభ్యర్థి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గున్నారు. ఈ సందర్భంగా కె.టి.ఆర్. మాట్లాడుతూ కేసీఆర్ ఏర్పాటైన 10 సంవత్సరాలలో ముస్లిం మైనారిటీల కోసం ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టింది, ముస్లిం పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు తౌఫా ఇచ్చాం, ఒక వైపు అభివృధి, మరోవైపు సంక్షేమ పథకాలు ప్రజలు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేఅని అన్నారు. అంతేకాకుండా కూకట్ పల్లి లో అభివృధి నీ చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును 70 వేల పైచిలుకు ఓట్లతో గెలిపించారని, అన్ని వర్గాల వారికి సమానంగా చూసుకున్న ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే, రాబోయే ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నీ గెలిపించాలని కోరారు.

# చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం కాయం

– ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్




**కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :** చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసానికి కామేశ్వరరావు గెలుపు తథ్యమని ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ఆదేశాలతో గురువారం గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారంలో భాగంగా కారుగుర్తుకు ఓటు వేయమని ఆల్విన్ కాలనీ ఫేస్1 విజయనగర్ కాలనీ, నవోదయ కాలనీలలో కాలనీ పెద్దలు అంజిరెడ్డి, రాజీ రెడ్డి స్వరూప, లావణ్య, మంజుల, కాసినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీను తదితరులతో కలిసి డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతులు ప్రజలు చాలా స్పష్టంగా బిఆర్ఎస్ కె సి ఆర్ ప్రభుత్వానికి కచ్చితంగా పట్టం కట్టబోతున్నారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రహిత్య నిర్ణయాలతో ప్రజలు ఇబంది పడుతున్న విషయాలు వివరిస్తూన్న సందర్భంలో ప్రజలనుండి విశేష స్పందన వచ్చిందని అన్నారు. ఈసారి కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగరడం కాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కట్ట శ్రీను, రవి, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, జగదీష్, సత్యనారాయణ, లలాన్, సాయి, మల్లేష్, నాగరాజు, కైసర, శ్రీను, సుల్తాన్, సలీం, నస్రీన్, ఏస్ కె బీబీ, గణిత, లక్ష్మి, నాగరని, వనజ, లక్ష్మి, తదితర నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన అలవి హాస్పిటల్ యజమాన్యం




**కుత్బుల్లాపూర్ మే 9(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐ డి పి ఎల్ పరిధిలోని ఆదర్శ్ నగర్ లో డాక్టర్. యం. చంద్రశేఖర్(జనరల్ ఫీజిషియన్ /డయాబెటాలిజిస్ట్) , డాక్టర్. బి.కళ్యాణి( స్త్రీల మరియు ప్రసూతి వైద్య నిపుణులు ), డాక్టర్ ఎన్,అరుణా దేవి (పిల్లల వైద్యులు) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇక్కడ కొడాలి నర్సింగ్ హోమ్ పేరు మీదగా ఉండేది ప్రస్తుతం అలవి హాస్పటల్ యజమాన్యం గత మూడు నెలల క్రితం తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా పేద, మధ్య తరగతి ప్రజలకు అన్ని రకాల రక్త పరీక్షలను మరియు లివర్ కి సంబంధించిన ఫైబ్రో స్కాన్ లాంటి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి వారికి అవసరమైన సూచనలు జారీ చేయడం జరుగుతుంది, అదేవిధంగా చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి నెల 9 వ తారీకు మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది ,అలవి హాస్పిటల్లో అనేక ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క సూచనలను తెలియజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం . శ్రీనివాసరావు, (గుండె వ్యాధి నిపుణులు), డాక్టర్ యం ప్రదీప్ రెడ్డి, (పిల్లల వైద్యులు), మరియు నర్సింగ్ మరియు ఇతర పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు ఎం ఎల్ ఏ అరేకపూడి గాంధీ ఆదేశాలతో గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం

**కుత్బుల్లాపూర్ మే 9(ప్రజా జ్యోతి )**బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు ఎం ఎల్ ఏ అరేకపూడి గాంధీ ఆదేశాలతో గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారంలో భాగంగా కారుగుర్తుకు ఓటు వేయమని ఆల్విన్ కాలనీ ఫేస్1 విజయనగర్ కాలనీ నవోదయ కాలనీలలో కాలనీ పెద్దలు అంజిరెడ్డి, రాజీ రెడ్డి స్వరూప, లావణ్య, మంజుల, కాసినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీను తదితరులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్న డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత, ఈ సందర్భంగా వారు మాట్లాడుతులు ప్రజలు చాలా స్పష్టంగా బిఆర్ఎస్ కె సి ఆర్ ప్రభుత్వానికి కచ్చితంగా పట్టం కట్టబోతున్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రహిత్య నిర్ణయాలతో ప్రజలు ఇబంది పడుతున్న విషయాలు వివరిస్తూన్న సందర్భంలో ప్రజలనుండి విశేష స్పందన వస్తుంది ఈసారి కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగరడం కాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో డివిజన్ కట్ట శ్రీను,రవి,రాములు గౌడ్,వెంకటేష్ గౌడ్, జగదీష్,సత్యనారాయణ, లలాన్, సాయి, మల్లేష్, నాగరాజు,, కైసర, శ్రీను, సుల్తాన్, సలీం, నస్రీన్, ఏస్ కె బీబీ, గణిత, లక్ష్మి, నాగరని, వనజ, లక్ష్మి, తదితర నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ 20 మంది

## బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కామారెడ్డి మండలం (ప్రజా జ్యోతి) మే 9.** ఉగ్రవయి గ్రామ మాజీ సర్పంచ్ సునీత జనార్ధన్ రెడ్డి మరియు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తమని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

– నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మల్లేశం



**అందోల్, మే09 (ప్రజాజ్యోతి)** దేశాభివృద్ధి కాంగ్రేస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పిట్ల మల్లేశం అన్నారు. గురువారం మండలంలోని మన్సాన్ పల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మనాభరెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షులు మల్లేశంల ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుస్తూ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ని మే 13 న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంచుతూ ప్రచారం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేదల ప్రభుత్వం నడుస్తున్నదని, సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీల హమీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం ఆలోచన చేస్తుంది. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా 5గ్యారంటీలను కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చేర్చినది. ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారు. ఈ సారి ప్రజల అండదండలు కాంగ్రెస్ పార్టీకి నిండుగా ఉన్నాయి. ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో మాదిరి కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

# బిబి పాటిల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

– మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్జప్ల గ్రామంలో ముమ్మర ప్రచారం



**వట్‌పల్లి, మే 09 (ప్రజాజ్యోతి):** వట్‌పల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్జప్ల గ్రామంలో బిజెపి శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వట్‌పల్లి మండలం నిర్జప్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు పండ్లు, వాటర్ బాటిల్లని పంచిపెట్టారు. నరేంద్రమోడీ ని మళ్ళీ ప్రధాని గా చేయడానికి జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ని గెలిపించాలని అందుకొరుకు 13న జరిగే ఎన్నికల్లో ఈవిఎంలో 2వ నెంబరు మీద అమూల్యమైన ఓటును వేయాలని గ్రామస్తులను కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వట్ పల్లి మండల బిజెపి అధ్యక్షులు సురేష్ గౌడ్, బిజెవైఎం జిల్లా కోశాధికారి దత్తు రెడ్డి, సీనియర్ నాయకులు అశోక్ పటేల్, శివమూర్తి, బీరప్ప, పాండు, అనిల్, శశిధర్, విఠల్ రావు, జైపాల్, లక్ష్మణ్ గౌడ్, గాండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం శుభ పరిణామం

– పిఈటి, మన ఊరు మన బడి స్థాపకులు ఎండి సాబేర్
– జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సౌజన్యంతో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం
– నెల రోజులపాటు కొనసాగనున్న శిక్షణ శిబిరం
– ఆసక్తి గల క్రీడాకారులు శిక్షణ శిబిరంలో పాల్గొనాలి
– పదేళ్లుగా చింతపట్లలో వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణ



**యాచారం, మే 09 (ప్రజాజ్యోతి):** నేటి సమాజంలో విద్యతోపాటు క్రీడలు ఓ అంతర్భాగమని క్రీడలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పిఈటి, మన ఊరు మనబడి స్థాపకులు ఎండి సాబేర్ అన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సౌజన్యంతో గురువారం చింతపట్ల జడ్పీ హైస్కూల్లో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం (2024) ను సాబేర్ ప్రారంభించారు. అనంతరం సాబేర్ మాట్లాడుతూ.. నెల రోజులపాటు శిక్షణ శిబిరం కొనసాగుతుందని ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు శిక్షణ ఉంటుందని ఆసక్తి కలిగిన క్రీడాకారులంతా శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చని అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పదేళ్లుగా కొనసాగుతున్న శిక్షణ శిబిరాల్లో అనేకమంది జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని వివిధ రంగాల్లో స్థిరపడ్డారని అన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో క్రీడా నైపుణ్యంతో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, విద్యలోనూ 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. గ్రామీణ క్రీడాకారులు వేసవి శిక్షణ శిబిరాల ద్వారా క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గిరి, నరేష్, సుధాకర్, క్రీడాకారులు అరుణ్, పాండు ఇతరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా నరేందర్ రెడ్డి

– నియమాక పత్రం అందజేసిన మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్



**చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి)** బిఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా సామ నరేందర్ రెడ్డిని నియమించారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బర్కల రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల మండల బిఆర్‌ఎస్ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం అల్లవాడ గ్రామానికి చెందిన సామ నరేందర్ రెడ్డిని మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మాజీ కనీస వేతనాల సంఘం చైర్మన్ నారాయణ చేతుల మీదుగా నిమమాక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని గెలుపు కోసం గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే యాదయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు సహకరించిన బిఆర్‌ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం పార్టీ బలోపేతం కోసం బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉరడి నరసింహులు, కసిరే వెంకటేష్, దండు సత్యం, ఎదిరే రాములు, కుమార్, కృష్ణ, రాఘవేందర్ రెడ్డి, తోట చంద్రశేఖర్ ఎర్రోళ్ల మహేందర్, రాంప్రసాద్ మహేష్, వెంకటేష్ బిఆర్‌ఎస్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని

# సిపిఎం కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**నందిగామ, మే 09(ప్రజాజ్యోతి):** ఫరూక్ నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామంలో సిపిఎం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను నాయక్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పార్లమెంటు ఎన్నికల్లో గిరిజనులు ఏకతాటిపై వచ్చి ముందుకొచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మెజార్టీతో గెలిపించాలని కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో గిరిజనులకు చేసింది ఏమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణలో గిరిజనులకు యూనివర్సిటీ లేదన్నారు కేంద్రంలో 400 సీట్లు కావాలని అంటుంది కాబట్టి బిజెపికి ఓట్లు వేస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఎత్తివేసే ప్రయత్నం చేసి రాజ్యాంగం మార్చే ప్రయత్నం బిజెపి చేస్తుంది కాబట్టి బిజెపిని నమ్మవద్దని మన హక్కులను రక్షించుకుందాం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్కే ఓటు వేసి గెలిపించాలని తండా ప్రజలను వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు తావు సింగ్ నాయక్ ఆర్ రమేష్ రాజేష్ పి. రమేష్ నరేందర్ రవి మోహన్ రెడ్యా నాయక్ హనుమంతు వాలియా నాయక్ పీరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు తప్ప.. అంతా ఉత్తిదే

– కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో హామీలేవి నెరవేరవు
– కాసాని గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు
– యెన్కెపల్లి గ్రామంలో బిఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం




**మొయినాబాద్ మే 09 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం లో మొయినాబాద్ మండల కేంద్రంలోని యెన్కెపల్లి గ్రామంలో బిఆర్‌ఎస్ నాయకులు కలిసి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలంటే లోక్ సభ ఎన్నికలలో బిఆర్‌ఎస్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసీఆర్ ప్రచారం దాటికి తట్టుకోలేక ఆయన ప్రచారం పైన 48 గంటలు నిషేధం విధిస్తే బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు 96 గంటలు అవిశ్రాంతంగా పనిచేస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు నష్టపోతున్నారని. కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో ఉచిత బస్సు తప్ప. ఇతర హామీలేమి అమలు కావడం లేదని. ఉచిత బస్సు పథకంతో ఆటో రిక్షా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ కుట్రలు తెలిసిన మనకు బిఆర్‌ఎస్ శ్రీరామరక్ష అన్న విషయం ఇప్పుడు తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హాయంలో నీళ్లు నిధులు నియామకాలకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం సాఫీగా సాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకవైపు నీటి కష్టాలు. మరోవైపు కరెంటు కష్టాలు. ప్రజలు వెంటాడుతున్నాయి. ఇప్పుడు రోజుకు 10 సార్లు కట్ అవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు అద్దం పడుతున్నారు. ఇప్పుడు రైతులకు అడ్డంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము. బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్. వార్డు సభ్యుడు సునీల్. సుభాష్ కుమ్మరి శ్రీనివాస్. ప్రతాప్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయం తథ్యం

– గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రవి గౌడ్

– నల్లవెల్లిలో గడపగడపకు బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



**యాచారం మే, 9 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ నల్లవెల్లి లో గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రవి గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఐదవ రోజు గడపగడపకు వెళ్లి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. రవి గౌడ్ ఇతర నాయకులు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలోనే ప్రజల సంతోషంగా ఉన్నారని గత పదేళ్లలో కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చారని ఈ ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థికి ప్రజలు పట్టం కట్టబెట్టడంతో క్యామ మల్లేష్ విజయం తథ్యమని కచ్చితంగా బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. గ్రామాలలో ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ ఇతర నాయకులతోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఇంటింటి ప్రచారం

– మాదిగలను విస్మరించిన పార్టీ కాంగ్రెస్ నీ రాజకీయంగా భూస్థాపితం చేస్తం

– కాంగ్రెస్ అంటే కాలయాపన పార్టీ...ప్రజా సమస్యలు పట్టని పార్టీ

– ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఒక్క ఎంపీ సీటు రణీయ్యొద్దు

– మాదిగలకు మద్దతుగా నిలిచిన బీజేపీకి ఓటు వేసి గెలిద్దాం

– బిజెపితోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యం

– చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కై ఎమ్మార్పీఎస్ ఇంటింటి ప్రచారం

– ఎమార్పిఎస్ షాబాద్ మండల ఇన్చార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ



**షాబాద్ మే 09 (ప్రజాజ్యోతి ):** సోమవారం షాబాద్ మండల మన్ మర్రి,అంతారు, సర్దార్ నగర్, కక్కులూర్ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ షాబాద్ మండల ఇన్చార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగల కళ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను సాకారం చేస్తున్న భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీ గారికి అండగా ఉండాలని మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి గెలుపుకై షాబాద్ గ్రామల్లో ఎమ్మార్పీఎస్ ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో బీజేపీ గెలుపు మాదిగల గెలుపుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు చేసిన మోసాన్ని మాదిగలు తిప్పి కొడతారని ఈ పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. జనాలని నమ్మించి గొంతుకోసే కాంగ్రెస్ పార్టీనీ ఓడగొట్టాలని ప్రజల కోసం శ్రమించే నరేంద్ర మోడీ గారిని మళ్లీ ప్రధాని చేయాలని ఓటర్లను నాయకులు కోరారు. మాదిగలంతా మే 13న బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎమ్మార్పీఎస్ హరిష్,నందు, మహేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థినే గెలిపించాలి

– మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్

– బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై గ్రామాల్లో ముమ్మర ప్రచారం



**యాచారం, మే 9 (ప్రజాజ్యోతి):** కేంద్ర బిజెపి ప్రభుత్వ అభివృద్ధి పనుల వల్లే బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బలపరిచిన భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కొత్తపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించడంతోపాటు మొండి గౌరెల్లిలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న 300 మంది కూలీల వద్దకు వెళ్లి ముమ్మర ప్రచారం నిర్వహించారు. రవీందర్ మాట్లాడుతూ.. బిజెపి అధికారంలో ఉంటేనే దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధిని సాధిస్తుందని మ-రోమారు మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. ఈ ప్రాంత మరింత అభివృద్ధి బిజెపి అభ్యర్థితోనే సాధ్యమని పార్టీలకు అతీతంగా బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల యాదగిరి రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్, కుంటి పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**చేవెళ్ల మే 09(ప్రజా జ్యోతి):** రంజిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో భగత్ సింగ్ నగర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణా రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సమత వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ పాల్గొని చేతి గుర్తుకు ఓటేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ పార్టీతో రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పల్గుట మాజీ సర్పంచ్ నడిపెల్లి నరసింహులు, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, బండారి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు మహమ్మద్ గయసుద్దీన్, మల్గారి మల్లారెడ్డి, స్వరూప శ్రీనివాస్, తాళ్ల సాయికుమార్ గౌడ్,బచ్చన్ గారి హనుమంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ గౌడ్, మద్దెల జంగయ్య, బురాన్ సురేష్, శంకర్, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

# వంశన్న గెలుపుతోనే పాలమూరు అభివృద్ధి

– కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం – హస్తం మన నేస్తం

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్, మే 09(ప్రజాజ్యోతి):** చౌదరిగుడా మండల పరిధిలోని పెద్దయెల్కిచెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దయెల్కిచెర్ల గ్రామంలో పెద్దఎత్తున పాల్గొన్న మహిళలు, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్థ ప్రజా నాయకుడు చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఎలాగైతే ప్రజా పాలన కొనసాగుతుందో.. దేశంలో కూడా అదేవిదంగా ప్రజా పాలన రావాలంటే చేతి గుర్తుకు ఓటువేసి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, చౌదరిగుడా, కొందురు మండలాల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి షాద్ నగర్ "రోడ్డుషో"ను విజయవంతం చేయండి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ జెనిగె జగన్

**కొత్తూరు మే 09 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాద్ నగర్ ఎన్నికల ప్రచారం రోడ్డు షో కార్యక్రమాన్ని నేడు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ జెనిగె జగన్



కోరారు. నేడు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో జరిగే సీఎం రోడ్డు షో కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడై కదిలి రావాలని కోరారు.

# షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కామారెడ్డి మండలం (ప్రజా జ్యోతి) మే 9.** క్యాసంపల్లి తండా గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీను కి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.